# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 254, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 28 - నవంబర్ - 2024


## ప్రధాని మోడీ వికసిత్ భారత్‌లో భాగమవ్వండి..
## యువతకు పిలుపునిచ్చిన పీవీ సింధు, ఆయుష్మాన్ ఖురానా



జాతీయ యువజనోత్సవం -2025 ను పురస్కరించుకుని ఇటీవల ప్రధాని మోడీ మన్ కీ బాత్ ఎపిసోడ్ లో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది జనవరి 11, 12 తేదీల్లో నేషనల్ యూత్? ఫెస్టివల్? ఉంటుందన్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో మిగతా..2లో

## తగ్గేదే లే.. డైరీ రంగంలో భారత్‌దే అగ్రస్థానం..
## ఇదిగో ఆసక్తికర వివరాలు



భారతదేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది.. కరోనావైరస్ వ్యాప్తి తర్వాత కొన్ని రంగాలు మందగించినప్పటికీ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో మళ్లీ వేగంగా వృద్ధిలోకి వస్తున్నాయి.. గతంతో పోలిస్తే పశుసంవర్ధక శాఖ, మత్స్య రంగం మళ్లీ పుంజుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే..గత కొన్నేళ్లుగా మిగతా..2లో

## వాళ్ల సంగతి చూడాల్సిందే.. సోషల్ మీడియాలో
## అసభ్య పోస్టులపై కేంద్రం సంచలన ప్రకటన...



ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని మిగతా..2లో

## అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: రాహుల్ గాంధీ



- అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ
- కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ
- లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య

న్యూఢిల్లీ : సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది.

# కులగణనతోనే సామాజిక న్యాయం 3.0

### రాజ్యాంగ రక్షణ ఉద్యమం రాహుల్ గాంధీకి పరిమితం కాదు



- పదేళ్లుగా దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది
- రాజ్యాంగ రక్షణకు రాహుల్ గాంధీ దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టారు
- దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోడీని ప్రజలు ఓడిస్తున్నారు
- వయనాడ్, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శం
- గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడుతుంటే
- మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోంది
- ఢిల్లీలో సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాజ్యాంగ రక్షణ ఉద్యమం కేవలం రాహుల్ గాంధీకి పరిమితమైన అంశంగా అనుకోవద్దని, మనమంతా అందులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుత పోరాటం రాజ్యాంగ రక్షకులు మిగతా..2లో

## తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు: కేటీఆర్



- దిలావర్‌పూర్‌లో దిగొచ్చినట్లుగానే లగచర్లలోనూ లెంపలేసుకోవాలన్న కేటీఆర్
- అమాయకుల భూములను దొంగచాటుగా లాక్కునే కుట్రలకు తెరదించాలన్న స్పష్టీకరణ
- సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు ప్రధాని కూడా వెనక్కి తగ్గిన చరిత్ర ఉందని వెల్లడి

హైదరాబాద్ : తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి... ఎంపీ సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు!



- మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటులో విఫలమైనందున రాష్ట్రపతి పాలన విధించాలన్న ఎంపీ
- ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేక పోయిందంటూ మండిపాటు
- నిన్నటితో అసెంబ్లీ గడువు కూడా ముగిసిందని గుర్తు చేసిన సంజయ్‌రౌత్

## గంజాయి అమ్మేవారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్!




- నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఇకపై ఈగల్ గా మార్పు
- గంజాయి, డ్రగ్స్ పైఉక్కుపాదం మోపాలన్న లోకేశ్

## పవన్ అంటే తుఫాన్ కాదు ఇక సునామీయే..
# ఉత్తరాదిన సనాతన ధర్మ శంఖారావం



అమరావతి : పవన్ కళ్యాణ్ ఇప్పుడు కేవలం జనసేన పార్టీ అధినేత మాత్రమే కాదు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ చేతిలో తిరుగులేని ప్రచారాస్త్రంగా మారారు. తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లో ఈ అస్త్రాన్ని ప్రయోగించిన కమలనాథులు.. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఆ తర్వాత జరగబోయే బిహార్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ మిగతా..2లో

## వంద కోట్లు సరే..
# రూ.12,400 కోట్ల మాటేమిటి?

- అదానీకి తాము రెడ్ సిగల్ వేస్తే.. సీఎం రెడ్‌కార్పెట్ వేశారంటూ ఎద్దేవా
- ముఖ్యమంత్రి అసహనంతో ఊగిపోతున్నారంటూ విమర్శలు
- ఢిల్లీకి 28 సార్లు వెళ్లి.. 28 పైసలు కూడా తేలేదంటూ వ్యాఖ్య



వివరాలు 2లో..

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయటం తోనే.. అదానీ ఫౌండేషన్ స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తీసుకోబోమంటూ ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటిం చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మిగతా..2లో

## అధికారులు నిద్రపోతున్నారా..? మాగనూర్ పాఠశాల ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం..!




హైదరాబాద్ : నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని మిగతా..2లో

## బంగ్లాదేశ్ లో కృష్ణదాస్ అరెస్టు, జగన్ కు అదానీ ముడుపుల అంశాలపై పవన్ స్పందన



- కృష్ణదాస్ అరెస్ట్ పై అందరం కలిసికట్టుగా పోరాడుదామన్న పవన్
- బంగ్లాదేశ్ లో హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు కలచివేస్తోందని ఆవేదన
- జగన్ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్య

బంగ్లాదేశ్ లో ఇస్కాన్ ప్రచారకుడు చిన్మయ్ కృష్ణదాస్ ను అరెస్ట్ చేయడం భారత్ లో కలకలం రేపుతోంది. ఈ అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. కృష్ణదాస్ అరెస్ట్ పై అందరం కలిసికట్టుగా పోరాడుదామని చెప్పారు. బంగ్లాదేశ్ లో హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు తనను తీవ్రంగా కలచివేస్తోందని అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కు విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం

## ఎంఈఓ కరుణ కుమారి షేక్ నాయబ్ రసూల్




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): బాలల బంగారు భవిష్యత్తు కొరకు బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బాల్య వివాహ రహిత ప్రకాశం కొరకు బంగారు బాల్యం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంఈఓ కరుణ కుమారి




అన్నారు. బుధవారం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసాపురం హైస్కూల్లో కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎంఈఓ కరుణ కుమారి మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో జరుగుతున్న "బాల్యవివాహాల ముగింపు" ప్రచారం కార్యక్రమంలో సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి అని అన్నారు. పౌరులందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొని బంగారు బాల్యం – బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, బాల్య వివాహ రహిత భారతదేశం ను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అన్ని గ్రామాలలో బాల్య వివాహాల ముగింపు కు ప్రతిజ్ఞ లక్ష్మి నరసాపురం హైస్కూల్లో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమయంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని బాల్య వివాహాలకు ముగింపు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బాల్య వివాహాలకు ముగింపు పలికి బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణంలో మీ వంతు సహకారం అందించి బాలల అందరికీ ప్రకాశవంతమైన సురక్షితమైన బంగారు బాల్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐషాక్, సిఆర్పి తిరుపతయ్య, ఎస్ఎంసి చైర్మన్ బి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి మాధవరావు, ఎస్ డి ఖాదర్ వలీ, పీ గాయత్రి, జ్యోతిలక్ష్మి,ఏం. ఖాజా హుస్సేన్, రహిమాన్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# గంధ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సిఐ బీమా నాయక్, ఎస్సై కిషోర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో –చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం సి ఎస్ పురం రోడ్డు నందు వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి గంధ మహోత్సవం ఈనెల 28వ తేదీ గురువారం జరగనున్న సందర్భంగా దర్గావద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన పామూరు



సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంధ మహోత్సవం సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, వివాదాల్లేకుండా సంతోషకర వాతావరణంలో చేసుకోవాలని దర్గా కమిటీ సభ్యులకు, స్థానిక ముస్లిం నాయకులకు వారు సూచించారు. గురువారం రాత్రి దర్గా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భోజనం సౌకర్యం కల్పిస్తున్నందున ఆ ప్రదేశాన్ని వారు పరిశీలించి కమిటీ సభ్యులకు పలు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ కాజా రహమతుల్లా, షేక్ హాజీ గౌస్, పందిటి హరీష్, తడికమళ్ళ సుబ్బారావు, కోడిగుంపల నాయిబ్ రసూల్, షేక్ మాచర్ల రహమాన్, పులి నాయిబా, ముబీనా మౌలాలి పలువురు దర్గా కమిటీ సభ్యులు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అభిషేకం





కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఒంగోలులోని హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవస్థానంలో జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అభిషేకంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చుండూరు రవి సతీ సమేతంగాపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కటారి శంకర్ మరియు లోటస్ గ్లోబల్ స్కూల్ చైర్పర్సన్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి, కుండా శ్రీనివాస్ రెడ్డి, మకాని జయప్రకాష్, నాటూరు జనార్దన్ రెడ్డి, మేడగం కృష్ణారెడ్డి, కాలేశావళి పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గంగసాని హుస్సేన్ రెడ్డి




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): బుధవారం బెంగుళూరులో పామూరు మండలం దూబగుంట్ల గ్రామానికి చెందిన చింతలపూడి కొండారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కొండారెడ్డి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి, కందుల శ్రీనివాసులు రెడ్డి, మితికాల బాలకృష్ణ తదితరులు.

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంపై అవగాహన




కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): బాల్ వివాహ్ ముక్త్ భరత్ ప్రచారంలో భాగంగా రాష్ట్ర,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె. భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో బాల్య వివాహ రహిత భారతదేశం కోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్




న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భారతదేశంలో బాల్య వివాహాలను అంతం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సాహసోపేతమైన అడుగు ముందుకు వేసిందని అన్నారు.బాల్య వివాహాలను నిర్మూలించేందుకు 'బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచారాన్ని ముందుకు తీసుకోని వెళ్లాలని అన్నారు.ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా బాలల బంగారు భవిష్యత్ కొరకు శ్రీకారం చుట్టిన బంగారు బాల్యం పై అవగాహన కలిగించారు.బాల్య వివాహాలకు ముగింపు పలికి బాల్య వివాహ రహిత భారతదేశం,బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్,బాల్య వివాహ రహిత ప్రకాశం ను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాల నారాయణ మాట్లాడుతూ బాలలందరు చదువుకొని భవిష్యత్ కు పునాదులు వేసుకోవాలని విద్యా హక్కు చట్టం పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వలన జరిగే అనార్థాలు, నష్టాలు గురించి వివరించి బాల్య వివాహల నిషేధ చట్టం 2006పై అవగాహన కలిగించారు.అనంతరం బాల్యవివాహాల రహిత భారతదేశం కోసం బాల్య వివాహలకు ముగింపు పలుకుతాం అని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు చంద్ర కుమారి,జయంతి,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన వారిపై సుమోటోగా కేసు నమోదు చేయాలి

## ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్




మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జి- వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్): మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ ఆవుల వెంకటరామయ్య అదే గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సర్వేయర్ కేశబోయిన యేసు రాజును ఆ పేరు పెట్టుకున్నందుకు నువ్వు మాదిగోడువని,నువ్వు నా బూట్లు తుడవాలి, నా కాళ్లు పట్టుకోవాలని వెంకటరామయ్య అన్నాడని ఆయన వేధింపులు తట్టుకోలేక నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని యేసు రాజు తీసుకున్న సెల్ఫీ వీడియో మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ వీడియోలో పంచాయతీ సెక్రటరీ ఆవుల వెంకటరామయ్య మాదిగ కులాన్ని కించపరిచినట్లు సర్వేయర్ యేసు రాజు చెప్పడం జరిగింది.ఈ విషయంపై ఎంఆర్పిఎస్ నాయకులు మాచర్ల రూబెన్ మాట్లాడుతూ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన వారిద్దరిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని లేని పక్షంలో ఈ విషయాన్ని తీవ్రతరం చేస్తామని రూబెన్ హెచ్చరించారు. ఈ విషయంపై పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 1,45 వేలు ధర పలికిన చెరువు వేలం పాట



(సంతమాగులూరు) (శుభోదయం న్యూస్) : : మండలంలోని మక్కెన వారి పాలెం గ్రామంలో 24 25, 25 -26 సంవత్సరానికి సంబంధించి చెరువు వేల పాటను బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఈవోపీఆర్డి శివకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ పాటగా లక్ష 39,000 నుంచి ప్రారంభం కాక పాటల ముగ్గురు పాల్గొన మక్కెన వారి పాలెం గ్రామానికి చెందిన నాగుపోతు కొండలు 1,45,000 పాడి కైవసం చేసుకున్నారు. సుమారు ఈ చెరువు 8 ఎకరాల 83 సెంట్లు విస్తీర్ణంలో ఉందని కార్యదర్శి నాగార్జున తెలిపారు.

# గురుకులంలోవిద్యార్థులకు బాలలరక్షణ,చట్టాలపైఅవగాహన




బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం పాటశాల విద్యార్ధులకు బాలలరక్షణ, చట్టాలపై అవగాహనకార్యక్రమంనిర్వహించడంజరిగింది. జిల్లాస్త్రీశిశుసంక్షేమ శాఖప్రాజెక్టుడైరెక్టర్ హేనాసుజన




ఆదేశాలమేరకు కావలిఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిసౌజన్య ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమంలో 5నుండి10వ తరగతిచదువుతున్నబాలికలకు భేటీబచావో భేటీపడావో, బాల్యవివాహాలనివారణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రక్తహీనత మరియు రుతుస్రావసమయంలో తీసుకోవలసినజాగ్రత్తలగురించి అవగాహనకలిగించారు. సఖివన్ స్టాప్ సిబ్బందిబాలవివాహాల నిరోధకచట్టం2006, మహిళలు మరియుబాలలసంరక్షణకై ప్రభుత్వంఏర్పాటుచేసిన 1098, 181, 112 హెల్ప్ లైన్ నంబర్ల ద్వారాఏర్పాటుచేసినరక్షణ వ్యవస్థగురించితెలియజేప్పారు. పై కార్యక్రమంలోసఖిలీగల్ అడ్వైజర్ ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ కమల, కేస్ వర్కర్ సాధన, బోగోలు మండలంఐసిడిఎస్ సూపర్వైజర్ కోటేశ్వరి, పాఠశాలప్రిన్సిపల్ పద్మావతి, సిబ్బంది నిర్మల, సునీత, అనుపమ, అంగన్వాడీ కార్యకర్తలుపిల్లలుతదితరులు పాల్గొన్నారు.

# మొగిలిచర్ల ముత్యాలపాడు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



లింగసముద్రం, రిపోర్ట్ కే సురేష్ (శుభోదయం న్యూస్) : పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కందుకూరి సహాయ వ్యవసాయ సహాయకురాలు పి అనసూయ మాట్లాడుతూ రాబో మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందువలన పంటల్లో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు గురించి తెలియజేశారు ప్రస్తుతము మినుము పంట రైతులు సాగు చేసినందువలన వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయలి అధిక వర్షాల వల్ల ఇనుము దాతువు లోపం వచ్చే అవకాశం ఉంది నివారణకు అనేబెతి 5.0గ్రామ్ నిమ్మ ఉప్పు 0.5గ్రామ్ మరియు యూరియా 20గ్రామ్ 1 లీటర్ నీటికి వారం రోజు వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయవలెనని తెలియజేశారు. వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ పంట బీమా పథకాన్ని గురించి తెలియజేశాడు ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రమణమ్మ గ్రామ వ్యవసాయ నాయకురాలు టి ప్రేమ్ బాబు వ్యవసాయ మార్కెటింగ్ అసిస్టెంట్ అనిల్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్రేన్స్ వర్సిటీతో ఆర్ ఎస్ ఆర్ ఒప్పందం: ఉపాధికి మార్గం



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలుమండలంకడనూతలలో గలరామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ కు సంబంధించికీలక ఒప్పందంజరిగింది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మరియు సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సంస్థ అయిన క్రేన్స్ వర్సిటీ వారిచేవిద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో వివిఎల్ఎస్ఐ, ఎంబిడెట్ సిస్టమ్స్ మరియు ఐఓటి నందు అత్యాధునికశిక్షణమరియు



ఉద్యోగావకాశాలుకల్పించుటకు అవగాహనఒప్పందం(ఎం ఓ యు) కుదుర్చుకోవడంజరిగింది. ఈ ఒప్పందంతో క్రేన్స్ వర్సిటీలాంటి ప్రముఖసంస్థతో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకుఆధునిక, సాంకేతిక రంగాలలోశిక్షణకుమరియు బహుళజాతి సంస్థల్లోఉపాధికి ఒక మార్గంఏర్పడినట్లుఅయింది. పై కార్యక్రమంలో క్రేన్స్ వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ అర్పితమిత్ర, ఆర్ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎస్ రెడ్డి, కళాశాల ఏఓ ఆర్వి రమణారెడ్డి, ఈసీఈ విభాగాధిపతి వి సునీల్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం



## ఆరు దశాబ్దాలుగా 26 దేశాలలో వాసవి క్లబ్ సేవలు : గవర్నర్ చిరంజీవి




మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య( శుభోదయం న్యూస్):ప్రపంచ వ్యాప్తంగా 26 దేశాలలో పేద,మధ్యతరగతి వారికి వాసవి క్లబ్ ఆరు దశాబ్దాలుగా సేవలు నిర్వహిస్తుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏగవర్నర్ మునగాల చిరంజీవి అన్నారు. మీ ఊరికి మీ గవర్నర్ కార్యక్రమంలో భాగంగావాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరు వాసవి క్లబ్లో చేరి పేద, మధ్య తరగతి వారికి సాయమందించాలన్నారు. వాసవి క్లబ్ కుల, మత రహితంగా సేవలందిస్తూ ముందుకెళ్తుందన్నారు.ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.70 కోట్లు ఖర్చు చేసి పలు సేవా కార్యక్ర మాలు చేస్తుందన్నారు. నూతన క్లబ్ ఏర్పా టుకు డిసెంబర్ నెలాఖరులోపు మెంబర్షిప్ నగదు,1010 ఫారం, 1006,1006 ఏ ఫారములు పూర్తిచేసిన క్లబ్బులకు వాసవి క్లబ్ జిల్లా కార్యాలయం నుండి ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్న కేశవ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, వ్యవ స్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకటనాగేశ్వరరావు, వాసవి క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ట్రెజరర్ కేశవరావు,జిల్లా నాయకులు మేడంనాగేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభదయం న్యూస్): బుచ్చయ్య పేట మండలం బంగారు మెట్ట పి భీమవరం మార్గ మధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 29న శుక్రవారం కడు రమ్యంగా జరుగునని మాజీ సర్పంచ్ తమరాన దాసు తెలిపారు. శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అదే రోజు మాహ శివరాత్రి సందర్భంగా వేద పండితులచే మహా రుద్రాభిషేకం చేయబడినని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం అయ్యప్ప భవాని శివ భక్తులకు మరియు ఇతర భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించిన ని ఆయన తెలిపారు. మహా రుద్రాభిషేకం చేసుకుని భక్తులు ఆలయం వద్ద ముందుగా పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ రుద్రాభిషేకంలో పాల్గొవాలని శివుని కటాక్షం పొందాలనిఉత్సవ కమిటీ కాళ్ళ కోటేశ్వరరావు పి రామానాయుడు తెలిపారు.

## కరకలో డ్రైనేజీల దుర్వాసన పట్టించుకోని అధికారులు



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జీ. శ్రీను (శుభోదయం న్యూస్): కరక గ్రామంలోని డ్రైనేజీలు క్లీనింగ్ చేయకపోవడం వలన మురికి కాలువలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. గత నాలుగు నెలల నుండి కూడా కరకలో ఏ డ్రైనేజీలు క్లీనింగ్ చేసి బీసింగ్ చల్లకపోవడం వలన కాలువలలో పురుగులు కనిపిస్తున్నాయి. మురుకికాలువలు దుర్వాసన వలన గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పారిసుద్యానికినికి మేరుగు పర్చేందుకు కృషి చేస్తున్నప్పటికీ అధికారులు గ్రామాల పారిశుద్ధ్యం పై దృష్టిచారిచడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు గ్రామంలో డ్రైనేజీ లు క్లీనింగ్ చేసి గ్రామస్తులు అరోగ్యలు కాపాడాలని కోరుకుంటున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వర్యులు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితులుపై పలు అంశాలను చర్చించారు.పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గారు నీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,సూపర్ సిక్స్ హామీలు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్నా అక్రమాలను, అరాచకాలను ప్రశ్నిస్తూ ప్రజలకు వివరించాలని తెలిపారని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.

## జాగృతి పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం.



మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య( శుభోదయం న్యూస్): శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలోబుధవారం స్థానిక ఆదర్శ పాఠశాల లోని విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ ను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మాచర్ల పట్టణంలోని ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో' భారత జాతికి నా హితవు' అనే పుస్తకం ఆధారంగా విద్యార్థిని, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించినట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలు పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం జాగృతి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వివేకానంద కలలు కన్నా నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థినీ ,విద్యార్థులు విద్యార్థులు దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి ముఖ్యంగా స్వామి వివేకానంద భావాలను అలవర్చుకొని, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఆదర్శ పాఠశాల హెచ్ఎం ఝాన్సీ మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ విధంగా విద్యార్థులకు జాగృతి పోటీలునిర్వహించి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే విధంగా కృషి చేయడం చాలా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు చాముండేశ్వరి శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




సిద్ధవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం టక్కోలి రైతు సేవా కేంద్రం పరిధిలో బీసీ కాలనీ మరియు లింగంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీ కె.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం వేళలో క్షేత్ర సందర్శన,తదుపరి గ్రామ సభ నిర్వహించి వరి పంటలో సస్య రక్షణ చర్యలు సకాలం లో తీసుకోవాలి అని తెలిపారు.దుంపల సుబ్బారెడ్డి అనే రైతు వరి పొలం లో పాము పొడతెగులు ఆశించింది.నివారణకు షీత్ మార్ లేదా కాసుగా మైసిన్ ఏ2.5 మిలీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి .అక్కడక్కడ కాండం తొలుచు పురుగు కూడా ఆశించింది.నివారణకు ఫ్లు బెండమైడ్ ఏ 50 మిల్లి లీటర్ లు ఎకరాకు పిచికారి చేయాలి.తదుపరి టక్కోలు ఆర్ ఎస్ కె ర్లో ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు గురించి ప్రతి రైతుకు వివరించాలి అని చెప్పడం జరిగింది. సిబ్బంది అందరూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. వరిలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు వివరించారు. వేరుశనగ లో విశిష్ట రకాన్ని రబీ లో నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 తేది లోపు సాగు చేసుకోవాలి.జింక్ లోప నివారణకు చిలేటెడ్ జింక్ 2గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.అలాగే చౌడు భూములు యాజమాన్యం, సాగునీటి పరీక్ష ప్రాధాన్యత వివరించటం జరిగింది.వరిలో ఆకుముడత, పచ్చ దోమ,ఆకు నల్లి నివారణ చర్యలు వివరించారు.యూరియా వినియోగాన్ని తగ్గించండి, పోటాష్ ఎరువు ను కూడా వేయాలి అని తెలిపారు. వారం లో ప్రతి మంగళ, బుధవారం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం 31.12.24 వరకు నిర్వహిస్తమని తెలిపారు.కావున రైతు సోదరులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలనీ మనవి చేశారు.ఈ కార్యక్రమాల్లో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ఆకుల వంశీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి వైపు పరుగులు




సిద్ధవటం, మండల విలేఖరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ):మండలంలోని,టక్కోలి గ్రామం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధివైపు పరుగులు పెడుతుంది గత వైసిపి ప్రభుత్వం లో,విద్యుత్ దీపాలు, మంచినీటి సమస్య, పలు రహదారిలో పేరుకుపోయిన పారిశుధ్యం సమస్యలపై ఆ ప్రాంతవాసులు అవస్థలు పడేవారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశాక పంచాయతీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాల అభివృద్ధికి తోల్పడుతున్నారని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు ఈ సందర్భంగా బుధవారం పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన గ్రామంలో విద్యుత్,నీటి సమస్య, పారిశుద్ధంపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అరుంధతి వాడలో నీటి సమస్యపై ఆ ప్రాంతవాసులు చాలా ఇబ్బంది పడేవారిని నీటి కొరత పరిష్కారం చేశామని చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రం వద్ద ఒక ఎకరా విస్తీర్ణంలో చదును చేపిస్తున్నామని హరిత రాయబారులకు ప్రతి నెల జీతాలు ఉందే విధంగా సర్పంచ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు పంచాయతీలో ఏదైనా ప్రజా సమస్యలు ఉంటే తెలియజేయాలని తెలియజేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ముఖ్యమంత్రి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుకి ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలోని పలు సమస్యలు తెలిపారు.కందుకూరు పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటం వలన నార్త్ బైపాస్ ఏర్పాటు చేయాలని కోరారు. కందుకూరు పట్టణానికి నార్త్ బైపాస్ సమస్య దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉందని దీనిని ఏర్పాటు చేయటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి అన్నారు..రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పొడగింపు, హార్టికల్చర్ కాలేజీ నిర్మాణం గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రతిపాదించారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ముఖ్యమంత్రికి తెలిపారు. రామతీర్థం జలాలను రూరల్ మండలం ప్రజలకు నీటి సరఫరా చేయటం వంటి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.. అలాగే రామాయపట్నం పోర్ట్ అనుబంద పరిశ్రమల ఏర్పాటు కృషి చేయాలని ముఖ్యమంత్రి వరులు ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏర్పాటు చేయనున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ( బిపిసిఎల్ ) ను ఏర్పాటు చేయటం వల్ల యువతకు ఉపాధితో పాటు, పారిశ్రామిక ప్రాంతంగా కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని కావున బిపిసిఎల్ ఏర్పాటును పరిశీలించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.

## మోటారు దొంగలు అరెస్టు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట:బోగోలు మండలంలోని సుందరగిరి వారి కండ్రికలో విద్యుత్ మోటారు దొంగతనానికి పాల్పడిన గోగులశామ్యూల్ (24)ను అరెస్టుచేసి చోరీసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బిట్రగుంట ఎస్సై భోజ్య బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. పోలీసులకథనంమేరకు బోగోలుమండలంసుందరగిరివారి కండ్రికకుచెందిన జంగాసుబ్బారెడ్డిఅనేరైతు ఎస్ వి పి ఎం కెనాల్ పైఏర్పాటుచేసినవిద్యుత్ మోటారును గుర్తుతెలియనిదొంగలు దొంగిలించుకునివెళ్లారని ఈనెల19వతేదీ బిట్రగుంటపోలీస్ స్టేషన్లోఫిర్యాదుచేశాడు. కేసుదర్యాప్తులోభాగంగాబుధవారం నాగులవరంపోలేరమ్మగుడిసమీపంలో కప్పరాళ్ళతిప్పకుచెందినగోగుల శామ్యూల్ ను అరెస్టుచేశారు. అనంతరంజరిగినవిచారణలో చోరీకాబడిన టెక్సమోకంపెనీకిచెందిన5హెచ్.పి విద్యుత్తుమోటారు, జలదంకిపోలీస్ స్టేషన్ కు సంబంధించిరెండుమోటార్లు, దగదర్తిపోలీస్ స్టేషన్ పరిధిలోమూడుమోటార్లు, మొత్తంఆరుమోటార్లనుస్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనానికిపాల్పడినముద్దాయి తోపాటుమరొకబాలుడునికూడా కోర్టులోహాజరు పరిచామనిపోలీసులుతెలిపారు.

## నూతన గృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకోండి



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : కేంద్రప్రభుత్వం కొత్తగామంజూరుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన యు2.0 పథకంలోఇల్లు నిర్మించుకోదలచినలబ్ధిదారులు వెంటనేఆన్ లైన్ లోదరఖాస్తు చేసుకోవాలని బోగోలుమండలగృహనిర్మాణశాఖఏఈ హేమంత్ కుమార్ బుధవారంఒకప్రకటనలోతెలిపాడు. దరఖాస్తుచేసుకునే లబ్ధిదారులు కుటుంబసభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ఆదాయధ్రువీకరణపత్రం, బ్యాంకు పాస్ బుక్, ఉపాధిహామీజాబ్ కార్డు, లబ్ధిదారునిసంతకంతోకూడిన రెండుపాస్ ఫోటోలు, ఆధార్ తో అనుసంధానమైనఫోన్ నంబర్లు తీసుకునివెళ్లాలన్నారు. ఈ నెలాఖరులోపుఆన్లైన్ ప్రక్రియ పూర్తికావలసిఉన్నందున గృహాలు కావలసినలబ్ధిదారులువెంటనే ఆన్లైన్లోదరఖాస్తుచేయాలన్నారు.

## కేటీఆర్టెక్నో స్కూల్ నందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకములు



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలసి యున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నవంబర్ 29 నఉ.7:30 ని లకు లక్ష్మీనరసింహస్వామి వారి యొక్క స్వాతి నక్షత్రం నందు స్వామివారికి ఎంతో వైభవపేతముగా పంచామృత అభిషేకము, ఫలోదక అభిషేకము జరుగును. కావున యావన్మంది భక్త మహాశయులందరూ విచ్చేసి స్వామివారి యొక్క అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి యొక్క దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి యొక్క కృపకు పాత్రులు కావలసి నదిగా ఆలయ కమిటీ వారు కోరారు.

## వాసవి క్లబ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్తీక వనభోజనాలు







ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం బుధవారం ఉదయం 10 గంటలకు కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆక్సిజన్ సిటీ నందు వాసవి క్లబ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్తీక వనారాధన మరియు వనభోజనాల కార్యక్రమాలు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు గోపూజ, ఉసిరి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక సహపంక్తి వనభోజనాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మహిళా విభాగం, పలువురు పట్టణ ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల దురాచారం రూపుమాపుదాం



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : విద్యాపరంగా, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా సమాజంలో ఇంకా బాల్య వివాహాలు జరుగుతుండడం దురదృష్టకరమని, బాల్య వివాహాల దురాచారం రూపుమావడం అందరి లక్ష్యం కావాలని ఎంపీడీవో సరోజినీ దేవి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో అవగాహన రాహిత్యం, అంతంత ఆర్థిక పరిస్థితులు, చదువు భారం అన్న భావన తల్లిదండ్రుల్లో ఉన్న కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. దీంతో చదువుతో బంగారు భవిష్యత్తుకు బాటలు పడాల్సిన వయస్సులో బాలికల మెడలో పుస్తెల తాడులు పడుతూ కుటుంబ వ్యవస్థలోకి రావాల్సి వస్తోందన్నారు. ప్రధానంగా బాల్య వివాహాల వల్ల కలికే నష్టాలతో పాటు బాలికల విద్య, ఆరోగ్యంతో పాటు హక్కులపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు బాధ్యతగా కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు నాగమణి, శ్రీదేవి,సిబ్బంది పాల్గొన్నారు.

## బుడ చైర్మన్ గా భాద్యతలు తీసుకున్న తెంటు లక్ష్మునాయుడు





విజయనగరం, (శుభోదయం న్యూస్ న్యూస్): బొబ్బిలి పట్టణం బుడ ఆఫీసులో చైర్మన్ పదవికి ప్రమాణస్వీకారం చేసిన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) ఆధ్వర్యంలో కోట నుంచి బయలుదేరి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుడ ఆఫీసుకు చేరుకుని, శుభ ముహుర్తాన భాద్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం పార్లమెంటరీ ఇంచార్జ్ శ్రీ కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామ్ మల్లిక్ నాయుడు, పతివాడ నారాయణస్వామి కుమారులు శ్రీ పతివాడ అప్పలనాయుడు, విజయనగరం కార్పొరేటర్ కర్రోతు నర్సింగరావు, బొబ్బిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మరిశర్ల రామారావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, బొబ్బిలి పట్టణం, బొబ్బిలి మండలం, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..అలాగే, బుడ పరిధి నాయకులే కాకుండా విజయనగరం, కురుపాం, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల టీడీపీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## అర్రిబోయిన రాంబాబును సత్కరించిన సలీం భాష



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత అర్రిబోయిన రాంబాబును మైనార్టీ సెల్ నాయకులు షేక్ సలీం భాష మల్లికార్జున్ నగర్ ప్రాథమిక పాఠశాలలో పెద్దలు మరియు విద్యార్థుల మధ్య ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సలీం భాష మాట్లాడుతూ మల్లికార్జున నగర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తనకు మంచి అవినాభావ సంబంధం ఉందని, ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు రాంబాబుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రజల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం నాయకులు వినతి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): పట్టణంలో నేటికి పరిష్కరం కానీవాసుల సమస్యలున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని, ఆయా వార్డులో ఈ నెల 9 వ తేది నుంచి 15వతేదీ వరకు జరిగిన సిపిఎం ప్రజా పోరు యాత్ర చేపట్టి ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబుకి వినతి పత్రాన్ని పట్టణ సిపిఎం కన్వీనర్ పేరుబోయియిన వెంకటేశ్వర్లు తోపాటు పలువురు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా 12వ వార్డు తూర్పు మా లపల్లిలో చర్చి ప్రక్కన ఉన్న మురికి గుంట (90 సెంట్లు) లోకి పల్లెలోని మురుగు నీరు పెడుతున్నారని, ఆ మురుగును చార్లెస్ కాన్వెంట్ ఎదురుగా ఉన్న పెద్ద కాలువ లోనికి కలిపే విధంగా మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలనీ లో ఉన్న స్థలంలో పార్కుని నిర్మిం చాలని, చంద్రమౌళి పార్క్ వెనుక వైపున స్మశాన వాటిక వెనక బజారు కలుపుతూ రోడ్డు వేసి, ఆ రోడికి ఇరువైపుల కాలువ నిర్మించాలని, విద్యుత్తు లైన్లు వేసి, వీధి దీపాలు వే యాలన్నారు. మంచి నీటి కుళాయిల ద్వారానే నీటిని ప్రతి ఇంటికి ఇప్పించాలన్నారు. 17వ వా ర్డులో గల ప్రగతి పాఠశాలఎదురుగా ఉన్న స్థలంలో జంగిల్ క్లియరెన్స్ చేయాలన్నారు. రాచుమల్ల నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన రోడ్డు నిర్మింప చేయాలని అదే మాదిరి కాలువలు నిర్మించి విద్యుత్ లైట్లు వేయించాలన్నారు. అంతే కాకుండా 25వ వార్డులో అంక మ్మ చెట్టు వద్ద గల భావి దగ్గర ఉన్న బోరింగ్ ను మరమ్మత్తులు చేయించాలన్నా రు. అంకమ్మ చెట్టు వద్ద రోడ్డు ఇరువైపులా ఉన్న వారికి ఇంటి పన్ను లు వేయాలన్నారు, అంతే కాకుండా వారికి రూ. 200ల నీటి కుళాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగు తున్న పట్టణ జనాభాకు అణుగుణంగా భూగర్భ డ్రైనేజీ ని ర్మించాలని, పారిశుద్ధ్య కార్మికులను పెంచి వార్డులలో పారిశుధ్యం మెరుగు పరచాలన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జగనన్న కాలనీలో స్థలాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇళ్లను నిర్మించి ఇవ్వా లని, చీరాల పోవు రహదారిలో నరసింహస్వామి గుడి వద్ద రోడ్డులో కంకరు పై వెంట నే తారు వేయాలన్నారు.గతంలో ఎప్పుడో 40 సంవ త్సరాల క్రితం వేసిన తాగునీటి పైపు లను మార్చి నూతన మంచి నీటి పైపు లైన్ వే యాలన్నారు. ఇటువంటి పలు సమస్యలను వెంటనే పరిస్కరించాలని కమిషన్ ను కోరారు.కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టి.ప్రతాప్ రెడ్డి,సాతులూరి లూతర్,సాతులూరి బాబు,జల్లెడ రాజ శేఖర్ పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి: ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): గడిచిన 5 సంవత్సరాలలో జల జీవన్ మిషన్ నిధులను ఉపయోగించకుండా ఉండటం వల్ల, గ్రామాలలో నీటి సమస్యలు అలాగే ఉన్నాయని మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలో పత్తిపాటి నివాసంలో మంగళవారం ఉదయం ఆర్. డబ్ల్యూ.ఎస్ , ఎన్ఎస్పి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో డిసెంబర్ 5 నా జరిగే నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ,చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలో పసుమర్రు గ్రామంలో చెరువుకు 6 కోట్ల నిధులతో పనులు పూర్తి అయినప్పటికీ,గ్రామంలో నీటి సరఫరా జరగడం లేదు. నీటి సరఫరా సమస్యలు నిరంతరం ఎందుకు వస్తున్నాయని, వెంటనే చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రత్తిపాటి ఆదేశించారు. నియోజకవర్గంలో 30 కోట్ల రూపాయల నిధులతో 64 పనులకు సంబంధించి,జల జీవన్ మిషన్ గ్రాంట్ కింద విడుదల అయిన పనుల పురోగతి వివరాలను పుల్లారావు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకూ 18 పనులు పూర్తి కాగా, 5 పనులు జరుగుతున్నాయని,41 పనులు ఇప్పటివరకూ మొదలు కాలేదని ఈ.ఈ తెలయజేయడం జరిగింది.ఇక మీదట ప్రణాళికా బద్ధంగా పనులన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పనులు పూర్తి చేయాలని అధికారులను ప్రత్తిపాటి ఆదేశించడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న సచివాలయ ఉద్యోగి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ లో నివాసం ఉంటున్న గంగమ్మ అనే మహిళకు రక్తం అత్యవసరం కాగా ఆమె కుటుంబ సభ్యులు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ను సంప్రదించగా ఆయన పట్టణంలోని పలువురికి సమాచారం చేరవేయడంతో పామూరు సచివాలయంలో ఇన్చార్జి హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న బి రాజమోహన్ రెడ్డి వెంటనే స్పందించి పట్టణంలోని ప్రజా వైద్యశాలకు చేరుకుని రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా డివి మనోహర్ మాట్లాడుతూ నేటి యువత రక్తదానం చేయడానికి ముందుకు రావడం సంతోషించదగ్గ పరిణామం అని అన్నారు. బాధ్యత మహిళా కుటుంబ సభ్యులు డివి మనోహర్ ను, రక్తదానం చేసిన బి రాజమోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## స్వర్ణ పంచాయతీల లక్ష్యాలను నెరవేర్చాలి : డిపిఓ రాజ్యలక్ష్మి




సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): స్వర్ణ పంచాయతీల లక్ష్యాలను నెరవేర్చాలని డిపిఓ రాజ్యలక్ష్మి తెలిపారు బుధవారం మండలంలోని మాధవరం,1 గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పంచాయతీల్లో జరుగుతున్న స్వర్ణ పంచాయతీల సర్వేలను ఆమె పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లాలో స్వర్ణ పంచాయతీలో చేపట్టిన సర్వేలు పక్కాగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు,పంచాయతీకార్యదర్శులు డేటాను,అప్లోడ్ చేయాలని అన్నారు. కార్యదర్శులు,ఇంటి పన్ను, నాన్ టాక్స్ లను,పరిశీలించి, 30,తేదీ లోపల, అప్లోడ్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాజ్ యాస్మిన్ కార్యదర్శి, లక్ష్మీ నరసయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి బహుమతులు పొందండి : డిఎం.సయానా బేగం




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి డిపో పరిధిలోని పామూరు మరియు సి ఎస్ పురం రూట్ లలో ప్రయాణం చేసిన ప్రయాణికులకు ఏర్పాటు చేసిన లక్కీ డీప్ ను బుధవారం ప్రయాణికుల సమక్షంలో లక్కీ డీప్ తీయడం జరిగింది. ఈ లక్కీ డీప్ లో గెలుపొందిన ప్రయాణికులకు వారికి ఫోన్ చేసి ఈ గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ సయానా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామూరు మరియు సి ఎస్ పురం రూట్ బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణికులు టికెట్ వెనకవైపు మీ సెల్ నెంబరు అడ్రస్ వ్రాసి బస్సులో అమర్చిన గిఫ్ట్ బాక్స్ లో వేసినట్లయితే ప్రతి 15 రోజులకు ఒకసారి కనిగిరి డిపోలో లక్కీ టిప్ తీయబడుతుందని తెలిపారు.ఈ లక్కీ డీప్ లో గొలుపొందిన వారికి ఆకర్షణ ఏమైనా బహుమతి సిఎంఆర్ జ్యువలరీ ఒంగోలు వారిచే అందించబడుతుందని తెలిపారు.కావున ఈ చక్కటి సదవకాశాన్ని ఉపయోగించుకొని ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు ఎ వి రమణమ్మ, ఎ డి సి లు, డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ కు టియుడబ్ల్యుజె(ఐ జె యు) నివాళి నిజమైన కమ్యూనిస్టు వాది పోటు : రాంనారాయణ



ఖమ్మం జిల్లా ప్రతినిధి వేల్పుల మురళి (శుభోదయం న్యూస్):సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠన్మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియడబ్ల్యుజె -ఐజెయు) జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.ఈమేరకు యూనియన్ ముఖ్య నాయకులు సిపిఐ జిల్లా కార్యాలయంలోని పోటు ప్రసాద్ భౌతకకాయాన్ని సందర్శించి నివాళ్ళులు అర్పించారు.నిజమైన కమ్యూనిస్టు వాది ,నిష్కలంక పోరాట యోధుడు ,ఉద్యమాలకు మార్గదర్శకుడు పోటు ప్రసాద్ అకాల మరణం కలచివేసిందన్నారు.అందరిలో తలలోనాలుకలా వ్యవహరించే పోటు ప్రసాద్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని టియుడబ్ల్యుజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె రాంనారాయణ పేర్కొన్నారు. కమ్యూనిస్టు కుటుంబానికి చెందిన పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్ని అంచలంచెలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి స్థాయికి ఎదిగారని అన్నారు.జర్నలిస్టు సమస్యలపై ఎప్పుడు కూడా సానుకూలంగా స్పందిస్తూ అండగా ఉండేవారని పేర్కొన్నారు.నిడారంబరుడు, వివాదరహితుడుగా పేరు సంపాదించుకోని రాజకీయాలకు అతీతంగా ఎంతో మంది అభిమానులను తన సొంతం చేసుకున్నారని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలను తు. చ తప్పకుండా పాటిస్తూ కార్మిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఆయన చెప్పారు. నివాళ్ళులు అర్పించిన వారిలో రాంనారాయణతోపాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,జిల్లానాయకులు నల్లజాల వెంకట్రావ్,మైనోద్దిన్,తాళ్ళూరి మురళీ, జనార్దనాచారి,కళ్యాణ్, చెరుకుపల్లి శ్రీనివాస్,గోసుల నాగేశ్వర్ రావు,బుర్రి శ్రీనివాస్,సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు,ఎన్ ఎస్ రావు,తుమ్మలపల్లి ప్రసాద్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులకు టియుడబ్ల్యుజె జిల్లా కమిటి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసింది.

## రామగుండం నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం పరిధిలో ఉన్న గోదావరిఖని లోని మార్కండేయ కాలనీ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో 110 క్రియాశీల సభ్యత్వం నమోదు చేసినటువంటి కార్యకర్తలు మరియు 100 మంది ముఖ్యమైన కార్యకర్తలు సమావేశంలో పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం స్పెషల్ అయినటువంటి గొట్టముక్కుల సురేష్ రెడ్డి గారికి 110 క్రియాశీల కార్యకర్తల ఫామ్ ఫరమస్ సమర్పించడం జరిగింది.ఈ సమావేశంలో గొట్టముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం మన యొక్క పార్టీ ఆదిత్యంగా బలంగా ఉందని రాబోయే స్థానిక ఎన్నికలు వస్తున్న సందర్భంగా మనం స్థానికంగా గ్రామ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి మన యొక్క పార్టీ ఎజెండాను అన్ని ఎన్నికల్లో ఈ విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసే కార్యకర్తల అందరికీ కోరడం జరిగింది. ఇప్పటినుండి ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి తిరుగుతూ నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పథకాలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేయాల్సిందిగా కోరడం జరిగింది ప్రజలందరూ కూడా బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని కాబట్టి మీరు అందరు కూడా ప్రజ ప్రతినిధులుగా ఎన్నుకోవాలి అంటే పార్టీలోనే ఆ ప్రభుత్వం విజయంలను ప్రజలందరికీ చేరే వేసినప్పుడే సాధ్యమవుతుందని ఇప్పటినుండి కార్యకర్తలు ఆ దిశలో పనిచేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి కార్యవర్గ సభ్యులు గొట్టముక్కుల సురేష్ రెడ్డి, గారు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ సోమవారపు లావణ్య, బిజెపి నాయకులు పెద్దపల్లి రవీందర్, దాసరి శ్రీనివాస్, ముకిరి రాజు, సులువ లక్ష్మీనరసయ్య, మహావాది రామన్న, జనగామ శివరామ కృష్ణ, తిలక్ నగర్ మండల అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్, ఆకుల శశికుమార్, జి మంజుల, వసంత, లక్ష్మి, గంద్ర స్వరూప, పాలకుర్తి మల్లేష్, బూడిద రమేష్, సురేష్, చుక్కల రాములు, లింగం నాయక్, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంను కలిశారు

### తిరుమల తిరుపతి దేవస్థానంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వినతి



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గారు ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని కలిసి తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో మరింత మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ, తిరుమలకి తెలంగాణ నుండి వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, వారి దర్శనం కోసం ప్రత్యేక కేటాయింపులు, సదుపాయాలు అవసరమని సూచించారు. భక్తులకు వెయ్యి నెంబర్ల కోటాను పెంచడం, ప్రత్యేక దర్శనం టోకెన్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో సహకరించి, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు.

## గురుకుల, పాఠశాలలను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### సమన్వయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గం ఈదునూరి నర్సింగ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు గురై తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని శైలజ మృతి చెందడం దురదృష్టకరం. ఈ సందర్భంగా.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింగ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి. ఇప్పటివరకు తరచుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కళాశాలలో కలుషిత ఆహారం వలన ఫుడ్ పాయిజన్ మరియు ఇతర కారణాలవల్ల ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు మృతి చెందుతా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రులు, అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ చేపట్టకుండా పట్టించుకోకపోవడం సిగ్గుచేటుకరం. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు విద్య శాఖ మంత్రిని నియమించ కుండా గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దనే విద్యాశాఖను ఉంచుకొని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేస్తూ.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము మరియు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని గురుకుల రెసిడెన్షియల్ స్కూల్స్ ఇదే గురుకుల పాఠశాలలు మక్కిపోయిన బియ్యం పురుగుల అన్నంతో విద్యార్థులకు పెడుతూ ఆరోకర వసతులు కల్పిస్తూ పాఠశాలలను నిర్వీర్యం చేసిన విషయం విధితమే. గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో తన హయాంలో తెలంగాణలోని నిరుపేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలను స్థాపించి ఒక్కో విద్యార్థికి సుమారుగా ఒక లక్ష 30 వేల రూపాయలు కేటాయిస్తూ.. నాణ్యమైన విద్యను కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడం జరిగింది. దీంతో గురుకుల పాఠశాల విద్యార్థులు ఐఐటి, ఇంజనీరింగ్, మరియు మెడికల్ కళాశాలలో అల్ ఇండియాలో మెడికల్ కళాశాలలో అత్యున్నతమైన ర్యాంకులు. సాధించింది మనం చూసాం. నేటి కాంగ్రెస్ ప్రభుత్వము ప్రస్తుత గురుకులాలను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఉంది. ఇంకెంత మంది ప్రాణాలను బలి తీసుకుంటారో చెప్పాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం

### వధువు- వరుడు లను ఆశీర్వదించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ దంపతులు





గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) : హైదరాబాద్ శంషాబాద్ లో బుధవారం రోజున 27.11.2024 న జరిగిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి గారి కూతురు వివాహానికి హాజరు అయినా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ - మనాలి ఠాకూర్ గారు.ఆ దంపతులను ఆశీర్వదించిన రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాగూర్ గారు మరియు మనాలి ఠాకూర్ గారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి గ్రామంలో బుదవారం వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రంలో తరుగు పేరుతో ఎలాంటి ఆకతవకలు జరగకుండా చూస్కోవాలని తెలియజేశారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.ప్రభుత్వం క్వింటాల్ కి “ఏ” గ్రేడ్ ధాన్యానికి 2320 “బి”గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుంది అని అన్నారు.అలాగే సన్న రకానికి 500 రూపాయల బోనస్ కూడా ఇస్తుందని తెలియజేశారు.ఆయనతో పాటు ఎల్లారెడ్డి నియోజక వర్గ ఆర్డీవో మన్నే ప్రభాకర్, ఎల్లారెడ్డి మండల సిఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్,మాజీ జడ్పిటిసి సామెల్, మాజీ ఎంపీటీసీ శాఖవత్ అలీ, మాజీ ఎంపిటిసి సంతోష్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ గఫర్, బిక్కనూరు సంజీవరెడ్డి, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఐదువేల ఆర్థిక సాయం చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కటికెల నర్సింలు గత రెండు రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, నర్సింలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధర్య పడద్దని మనోధైర్యం కల్పించి 5000 రూపాయల ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందజేశారు. ఆయనతోపాటు అమ్మాజీపూర్ మాజీ సర్పంచ్ దత్తు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, మతమాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాల్మన్, మాజీ వార్డు మెంబర్ నారాయణ, అమర్ గౌడ్, కిషన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పడి పూజలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అయ్యప్ప స్వామి పడి పూజలోనీ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీకాంత్ స్వామి, శ్రీనివాస్ స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం భిక్ష కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.ఆయనతో పాటు ఎల్లారెడ్డి నియోజక వర్గ ఆర్డీవో మన్నే ప్రభాకర్, ఎల్లారెడ్డి మండల సిఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్,మాజీ జడ్పిటిసి సామెల్, మాజీ ఎంపీటీసీ శాఖవత్ అలీ, మాజీ ఎంపిటిసి సంతోష్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ గఫర్, బిక్కనూరు సంజీవరెడ్డి, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ప్రారంభ పూజలో మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి...



దోమ మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):వైద్యులకు అందుబాటు లోనే మెడికల్ దుకాణాలు ఉంటే చికిత్సలకు వచ్చే వారికీ అనుకూలంగా ఉంటుంది.అని దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం దోమ మండల కేంద్రం లోని ఆటో స్టాండ్ దగ్గరి దుకాణాల సముదాయంలో ఉన్న ఆర్ ఎంపీ వైద్యులు భాగ్య ప్రతమ చికిత్స కేంద్రం లో సంతోష్ మెడికల్ షాప్ నూతనంగా ప్రారంభం అయింది.మెడికల్ షాప్ వైద్య కేంద్రం నిర్వాహకులు సంతోష,భాగ్య,దంపతులు నిర్వహించిన పూజా కార్యక్రమం లో సర్పంచ్ తో పాటు స్థానికులు బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి,వేణు,విష్ణు,అర్చకులు శేషాద్రి పంతులు,తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో మహేష్ బాబు, తహసిల్దార్...



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దోమ మండలంలోని ప్రతి పాఠశాలలను మధ్యాహ్నం భోజనము మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలన నిమిత్తం మండల ఫుడ్ కమిటీ లో తహసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ త్రిసభ్య కమిటీగా వ్యవహరించవలసిందిగా ఆదేశించడం జరిగింది.అందుకు గాను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల లో మధ్యాహ్న భోజనం ను సరపరా కాబడిన బియ్యమును, మెనూ ప్రకారం చేయబడిన వంటలను పరిశీలించి విద్యార్థినీలతో భోజనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య,మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం ఎంపీడీవో మహేష్ బాబు...



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు కేజీబీవీ విద్యార్థినిలకు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఉపన్యాస పోటీ నందు మొదటి రెండవ మూడవ బహుమతులు గెలుపొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్ర వికారాబాద్ వారిచే బహుమతులు ఇవ్వడం జరిగినది. మొదటి బహుమతిగా అనిల్ కుమార్, రెండవ బహుమతి శిరీష, మరియు మూడవ బహుమతి వైష్ణవి,కి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రూప దేవి, కళాశాల సిబ్బంది రాములు, గంగం విద్యా రెడ్డి, లక్ష్మయ్య, సువర్ణ మరియు ఈజీఎఫ్ సిబ్బంది నర్సింలు, రాములు, యాదయ్య పాల్గొనినారు.

## అంత్యక్రియలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



బొల్లారం: (శుభోదయం న్యూస్ ):బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో నివసించే కోల్కత్తా రాష్ట్రానికి చెందిన మల్లేష్ (90) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ యువజన నాయకులు వీ.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వి.వి.ఆర్ ఫౌండేషన్ తరఫున అంత్యక్రియల నిమిత్తం ఐదువేల 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నరసింహులు, నాగేశ్వర్ రెడ్డి, దుర్యోధన, గోపి, కృష్ణారావు, తేజ, శ్రీకాంత్, రాజు, కార్తీక, భాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కర్ధనూరు గ్రామంలో 18 మెట్ల కలశ పూజ మరియు అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్



పటాన్చెరు: (శుభోదయం న్యూస్ ):పటాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ వడ్డే కుమార్ అన్నగారి ఆధ్వర్యంలో జరిగిన 18 మెట్ల కలశపూజ మరియు అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని, అయ్యప్ప స్వామిని దర్శించుకున్న బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్. మరియు అమీన్‌పూర్ మాజీ ఎంపీటీసీ కలప్ప చారి అన్నగారి కుమారుడి వివాహానికి హాజరైన బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్.

## అన్నారం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్ ):మంగళవారం గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్తు హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వాకిట శ్రీదేవి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను వివరించారు 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించబడి జనవరి 26వ తేదీన 1950వ సంవత్సరంలో అమలు పరచుకున్నామని మన భారత దేశ సార్వభౌర్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నెలకొల్పుటకు ప్రాతమ హక్కులు బాధ్యతలు సమానత్వం భావ ప్రకటన పెంపొందించుటకు రాజ్యాంగం పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచనలో ఉపన్యాసాలు డ్రాయింగ్స్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బి మణికుమార్ బిహెచ్ఎల్ ప్రసన్న శశిరేఖ సంపత్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ కు తరలిరండి..!

-తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



సంగెం,(శుభోదయం):తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడినటువంటి ప్రతి ఒక్కరూ దీక్షాదివాస్ లో భాగస్వాములు కావాలని బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన విద్యార్థులు,ఉద్యమకారులు,ప్రజాసంఘాల నాయకులు,కార్మికులు, కర్షకులు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు,లాయర్లు,వైద్యులు,వివిధ సంఘాలు భాగస్వాములు కావాలని ఉద్యమకారుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..2001 నుండి కేసీఆర్ వెంట నడిచానని,తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ వచ్చుడో...కెసిఆర్ సచ్చుడో...అనే నినాదంతో నవంబర్ 29న దీక్షను చేపట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమం కోసం ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ దీక్షా దివాస్ ను ఘనంగా నిర్వహించుకోవాలని,అందులో అందరు భాగస్వాములు కావాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా,పది సంవత్సరాల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్ చరిత్రను ఎవరు రూపుమాపలేరని అన్నారు.భవిష్యత్ తరాలకు కేసీఆర్ చరిత్రను,తెలంగాణ ఉద్యమ ఘట్టాలను తెలిపేందుకు దీక్ష దివాసులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## విజయోత్సవ సభకు..తరలి వెళ్దాం మెదక్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి




పాపన్నపేట, మండల రిపోర్టర్ -రవి (శుభోదయం న్యూస్):నవంబర్ 29,30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులు,రైతులకు పిలుపు నిచ్చారు.బుధవారం కొత్తపల్లి సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ,రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు.సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్ లోనే రూ.72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ,అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు.గత యాసంగిలో రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకుందన్నారు.డిసెంబర్ లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు.రాబోయే ఉగాది నుంచి రేషన్ దుకాణంలో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సభకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,కిసాన్ సెల్ నాయకులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్,వెంకటేశ్వర రెడ్డి,రమేష్ గౌడ్,సందీప్,ముజీభ్,యాదగిరి తదితరులు ఉన్నారు.

## కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర మంత్రి కి వివరించారుప్రత్యేకంగా, రాష్ట్రంలో రోడ్డు సదుపాయాలు మెరుగుపరచడం, కొత్త రోడ్డు నిర్మాణాలు, తెలంగాణలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు,రవాణా సంబంధిత అనేక ప్రాజెక్టుల వేగవంతమైన అనుమతులు పై చర్చించారు.సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ..కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కేంద్ర రవాణా శాఖ మంత్రిని కలవడం పై తెలంగాణలో రవాణా రంగ సంస్థ మరింత అభివృద్ధి చేసుకోవడానికి వీలుగా ఒక కొత్త దిశకు మార్గం అవుతుంది గడ్డం వంశీ అన్నారు.

## 27 వ సారి రక్తదానం చేసిన ఎల్లారెడ్డి వాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీ (62) మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు,రెడ్ క్రాస్ డివిజన్ సెక్రెటరీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్ 27వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహించడమే కాకుండా సామాజిక సేవలో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు సహాయ సహకారాలను అందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్ సేవలు అభినంద నీయమని వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ప్రభుత్వ ఉద్యోగులు రక్తదానానికి ముందుకు రావాలని,27వ సారి రక్తదానం చేసినందుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,సలహాదారులు వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## సర్వేయర్ ఏసు రాజును వేధిస్తున్న అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి - అశోక్ సింహ యాదవ్.,



మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్): గ్రామ సచివాలయ సర్వేయర్ ఏసు రాజు పై వేధింపులకు గురిచేస్తున్న తాళ్లపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ పై తగిన చర్యలు తీసుకోవాలని. యాదవ్ ఉత్తన్ సమితి భారత్- ఏపీ సంఘ జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్అన్నారు. పట్టణంలోని స్థానిక యాదవ్ సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పని చేస్తున్న కేసనబోయిన ఏసు రాజును కులం పేరుతో దూసిస్తూ, తనపై వత్తిడికి గురిచేస్తు, ఏసు రాజు అనే పేరు పెట్టుకున్నడాని తనను చులకనగా మాట్లాడుతూ వేధిస్తున్నాడాని మంగళవారం సర్వేయర్ యేసు రాజు ఆత్మహత్య ప్రయత్నం చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకొని సోషల్ మీడియాలో పెట్టడంతో ఆ సెక్రటరీ గుట్టు బయటపడిందని ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ సెక్రటరీ గతంలో కూడా ఒక మహిళ ఉద్యోగిపై అసభ్యంగా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని, ఆ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులను అధికారులు విచారించాలని కోరారు. యాదవులపై దాడి చేసిన, కులం పేరుతో దూషించినా సహించే ప్రసక్తేలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని వీలైనంత త్వరగా బీసీల చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

## డాక్టర్ అంబేద్కర్ గారిని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి




స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): కాకినాడ జిల్లా రామచంద్రపురంలో అల్క్. . చప్పిడి వెంకటేశ్వర రావు గారు రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి. ప్రతి ఒక్కరూ సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలి డాక్టర్ చప్పిడి రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని ఏ గ్రంథం చదవకపోయినా రాజ్యాంగ గ్రంధాన్ని మాత్రం ప్రతి ఒక్కరు చదవాలని. మనకి రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని దాన్ని ఫలాలు అనేక హక్కులు మనం పొంది ఉన్నామని అందువలనే భారతదేశము ఎంతోమంది త్యాగదనులు వారికి వారికి నేతృత్వం వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి అనిఅలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు రామచంద్రపురం పాత బస్టాండ్ వద్ద జరిగిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు నాగిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలోప్రతినెల జరిగే వైద్య శిబిరంలో సుమారు 440 మంది పేషెంట్లను పరీక్షించి ఉచితంగా మందులు పంచడం జరిగింది కె.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కేవీ సత్యనారాయణ లెనోవా డెంటల్ హాస్పిటల్ వైద్యులు తదితరులు సేవలందించారు.

## విద్యార్థులు, నిరుద్యోగులకు అందుబాటులో గ్రంథాలయాలు జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్మన్ సుహాసిని రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో - హనుమద్రీ బాలాగౌడ్ (శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని ఆమె పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేసి గ్రంథాలయం ప్రారంభం కి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నెల రోజుల్లోపు గ్రంథాలయం అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంకు పెద్దపీట వేస్తుందని ఆమె అన్నారు. యువతకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దుతున్నామని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో గ్రంథాలయాల్లో అన్ని రకాల లో పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, జిల్లా మహిళా మండలాధ్యక్షురాలు ముక్తాబై తదితరులు పాల్గొన్నారు.



## మట్టి పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులు వాడండి!




టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మట్టి పరీక్షల ఆధారంగా రైతులు పంటలకు రసాయన ఎరువులు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి జి స్వర్ణలత తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం కవుటూరివారిపాలెంలో జరిగిన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంటల బీమా నమోదు చేసుకోవాలన్నారు. భీమా ప్రీమియంల గురించి వివరిస్తూ... శనగ పంటకు ఎకరాకి ఈ 368/- రూపాయలు, వరి పంటకు 215/-, జొన్నకు 60/-, మినుముకు103/-, మిరపకు525/-, మొక్కజొన్నకు105/- చెల్లించి పంటల భీమా నమోదు చేసుకోవచ్చని అన్నారు. రైతులు సెనగలో ఎండు తెగులు నివారణకు ముందుగా 'మేవర్ గోల్డ్ ' అనే ముందు ఒక(1) కిలో విత్తనానికి వన్(1) ఎంఎల్ మందుతో శుద్ధి చేసి తర్వాత ట్రైకోడర్మా విరిడి ఒక కిలో విత్తనాలకు 8 నుండి 10 గ్రాముల పొడితో విత్తన శుద్ధి చేసుకుని విత్తనాలు నాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకుటూరివారిపాలెం సర్పంచ్ కే సుబ్బమ్మ వ్యవసాయ సహాయకులు శ్రీమతి ప్రావీణ్యం శ్రీమతి నయోమి గోపి తదితర విస్తరణ అధికారులు జమ్ములపాలెం కకుటూరివారిపాలెం రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## యాడికి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి




యాడికి నవంబర్ 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ((శుభోదయం న్యూస్ ):తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం యాడికి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా నల్ల రాళ్ల తిమ్మాపురం గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.స్థానికులతో గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం యాడికి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న నీటి సంపులను పరిశీలించి, అధికారులతో, వాటర్ మాన్ లతో తాగునీటి సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా పైప్ లైన్లను జనవరిలోపు సరిచేసి ఉంచాలన్నారు.భైరవ కొండపై ఉన్న ట్యాంకులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.హాస్పిటల్ కాలనీ చెన్నకేశవ స్వామి కాలనీ, చౌడేశ్వరి కాలనీలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉండడంతో ఆయా కాలనీలో కలియతిరిగి డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.యాడికి మండల కేంద్రంలో డ్రైనేజీ సమస్య నీటి సమస్య లేకుండా మూడు నెలలలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతో డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో ఆసుపత్రి అంతా శుభ్రపరచి శుభ్రంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎం.పి.డి.ఓ వీర్రాజు, ఆఆర్ బ్ల్యూఎస్ డీఈ రాంగోపాల్ రెడ్డి, జేఈ దేవ, సచివాలయ సిబ్బంది, మండల నాయకులు కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ, రాజశేఖర్ నాయుడు, రామచంద్రారెడ్డి,సుభాన్, చంద్ర, బొట్టు శేఖర్, మధురాజు, నీలకంఠ, నారాయణస్వామి, రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, త్రినాథ్ రెడ్డి, విజయ్, నరసింహ చౌదరి, తదితర యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## అభయాంజనేయ స్వామి పూజలో పాల్గొన్న రామకృష్ణ ధనేశ్వర్ దంపతులు......



దోమ మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):మనం మోత్కూరు గ్రామంలో ఈరోజు మంగళవారం దినాన ఉదయం సమయంలో అభయాంజనేయ స్వామి పూజలో పాల్గొన్న కొత్తపేట రామకృష్ణ దనేశ్వర్ దంపతులు. రావికుంట దగ్గర ఉన్నటువంటి అభయ అంజనేయ స్వామి పురాతన కాలంలో విగ్రహాలు ఉండటం జరిగింది. విగ్రహాలకు ఈరోజు చందన కార్యక్రమం చేసి అభయాంజనేయ స్వామి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనందం, గండుమల్ల మొగులయ్య, రాఘవేందర్ రెడ్డి, సంపల్లె చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతో పవన్ కళ్యాణ్ సమావేశం..వీటిపై చర్చ



**న్యూఢిల్లీ,:** ప్రధాని మోడీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. అయితే.. ఈ తరుణంలోనే ప్రధాని మోడీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏపీ సమస్యలు , ప్రస్తుత రాజకీయ విషయాలు, మహారాష్ట్ర రాజకీయాలపై ప్రధాని మోడీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. ఇక అటు తెలుగు రాష్ట్రాల ఎన్డీఏ ఎంపీలకు ఇవాళ పవన్ కళ్యాణ్ విందు ఇవ్వనున్నారు. తాజ్ హోటల్‌లో విందు ఏర్పాటు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఏపీలో బీజేపీ, తెలుగుదేశం, జనసేన ఎంపీలతో పాటు తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఆహ్వానం పంపారు పవన్.

## అదానీని కేంద్ర ప్రభుత్వమే కాపాడుతోంది



న్యూఢిల్లీ : సౌర విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి అదానీ లేదా, అదానీ గ్రూపు వ్యక్తులు భారతీయ అధికారులకు ముడుపులు ముట్టజెప్పారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. ఈ వ్యవహారం ప్రస్తుతం పెను సంచనలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విరుచుకుపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'అదానీ విషయం బయటకు వచ్చినా.. ఆయననెందుకు అరెస్టు చేయలేదు. అదానీపై ఆరోపణలు వచ్చినా.. సహజంగానే ఈ ఆరోపణల్ని ఆయన యధావిధిగా తిరస్కరిస్తారు. ఈ విషయంలో అదానీని అరెస్టు చేయమని మేము డిమాండ్ చేస్తున్నాం' అని ఆయన అన్నారు. కాగా, 'చిన్న చిన్న ఆరోపణలకే ప్రజల్ని అరెస్టు చేస్తున్నారు. అదే జెంటిల్‌మెన్ అయిన గౌతమ్ అదానీ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చిన వ్యక్తిని అరెస్టు చేయరా? జైల్లో ఉండాల్సిన అదానీని కేంద్ర ప్రభుత్వం కాపాడుతోంది' అని రాహుల్ ఆరోపించారు.

## అమెరికా కేసుతో 55 బిలియన్ డాలర్ల నష్టం




ముంబయి : అమెరికా అవినీతి ఆరోపణలతో దాదాపు 55 బిలియన్ డాలర్ల నష్టాన్ని ఎదుర్కొన్నట్లు అదానీ గ్రూప్ బుధవారం ప్రకటించింది. ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (యుఎస్ డిఓజె) నేరారోపణలను ప్రకటించినప్పటి నుండి తమ 11 లిస్టెడ్ కంపెనీలలో దాని మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో సుమారు 55 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. నవంబర్ 20న అదానీపై ప్రకటించిన ఆరోపణలతో అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొంది. ఈ ఆరోపణలు నిరాధారమనవిగా పేర్కొంటూ తిరస్కరించింది. అంతర్జాతీయ ప్రాజెక్టు రద్దు, ఆర్థికమార్కెట్‌పై ప్రభావం, వ్యూహాత్మక భాగస్వామ్యులు, పెట్టుబడిదారులు మరియు ప్రజల నుండి ఆకస్మిక పరిశీలన వంటి తీవ్రమైన పరిణామాలు ఎదురైనట్లు అదానీ గ్రూప్ పేర్కొంది.ు

## తీవ్రస్థాయిలో పడిపోయిన గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో గాలి నాణ్యతలు తీవ్రస్థాయిలో పడిపోయాయి. బుధవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీలో 301 స్థాయిలో గాలి నాణ్యతలు నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. దీంతో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరిలో నమోదైనట్లు సిపిసిబి పేర్కొంది. కాగా ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యతల స్థాయిలు ఇలా ఉన్నాయి. లోధి రోడ్ సమీపంలో 254, ఇందిరిగాంధీ అంతర్జాతీయ విమానశ్రయం వద్ద 298, పూసా వద్ద 281, ఓక్లా ఫేజ్ వద్ద 298 స్థాయిల్లో గాలి నాణ్యతలు నమోదయ్యాయి. అలాగే ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో తీవ్రస్థాయిలో ఎక్యూఐ నమోదైంది. అశోక్ విహార్ వద్ద 316, ఆనంద్ విహార్ 311, వాజీర్‌పూర్ 331, వివేక్ విహార్ 318, షాదిపూర్ 375 స్థాయిల్లో గాలి నాణ్యతలు నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. ఢిల్లీలో గాలి నాణ్యతలు తీవ్రస్థాయిలో పడిపోవడం వల్ల స్థానికులు శ్వాసకోశ సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. కాలుష్య నివారణ చర్యల్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నా.. ఫలితం నామమాత్రంగానే ఉంటుంది.

## ఇజ్రాయిల్ - హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణకు ఆమోదం



ఇంటర్నెట్ డెస్క్ : అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్, హిజ్బుల్లా కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించాయి. ఇజ్రాయిల్ - హిజ్బుల్లాల మధ్య కాల్పుల విరమణ బుధవారం తెల్లవారుజామున నుండి అమల్లోకి వచ్చింది. యునైటెడ్ స్టేట్స్, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వం చేసిన ఒప్పందాన్ని ఇరుపక్షాలు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తెలిపారు. గత సంవత్సరం గాజా యుద్ధంతో చెలరేగినప్పటి నుండి వేలాది మందిని పొట్టనపెట్టుకున్న ఇజ్రాయెల్-లెబనీస్ సరిహద్దులో వివాదానికి ముగింపు పలకడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని తెలిపారు. ఇజ్రాయిల్ భద్రతా మంత్రివర్గం 10-1 ఓట్లలో ఒప్పందాన్ని ఆమోదించిన కొద్దిసేపటికే బిడెన్ మంగళవారం వైట్‌హౌస్‌లో మాట్లాడారు. తాను ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, లెబనాన్ తాత్కాలిక ప్రధాని నజీబ్ మికాటితో మాట్లాడానని, స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున నుండి పోరాటం ముగుస్తుందని ఆయన చెప్పారు. లెబనాన్ సైన్యం ఇజ్రాయిల్‌తో సరిహద్దుకు సమీపంలో ఉన్న భూభాగాన్ని ఆధీనంలోకి తీసుకున్నందున ఇజ్రాయిల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. హిజ్బుల్లా అక్కడ తన మౌలిక సదుపాయాలను పునర్నిర్మించకుండా చూసుకుంటుందని బిడెన్ చెప్పారు. రెండు వైపులా ఉన్న పౌరులు త్వరలో తమ కమ్యూనిటీలకు సురక్షితంగా తిరిగి రాగలుగుతారని బిడెన్ చెప్పారు. అంతకముందు లెబనాన్‌లోని హిజ్బుల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ప్రకటించారు. లెబనాన్‌లోని హిజ్బుల్లాతో కాల్పుల విరమణ ఒప్పందం గురించి తన భద్రతా క్యాబినెట్‌తో సమావేశం తర్వాత ఈ ప్రకటన చేశారు. అయితే హిజ్బుల్లా నుండి ఉల్లంఘన జరిగితే గట్టిగా ప్రతిస్పందిస్తానని చెప్పారు. అయితే ఈ ఒప్పందంపై హిజ్బుల్లా, ఇరాన్ నుండి అధికారికంగా ప్రకటన వెలువడలేదు.

## ఫుడ్ పాయిజనింగ్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంచలన కామెంట్స్



**హైదరాబాద్, :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురవుతున్న ఘటనలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఇప్పటికీ తమ ప్లేట్లలో విషమే తింటున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఫుడ్ పాయిజనింగ్ అనేది చేదు వారసత్వంగా వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. మార్పు తీసుకువస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తప్పా.. పిల్లల దుస్థితిలో ఎలాంటి మార్పు తీసుకురాలేకపోయిందని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం మాత్రమే కాదని, ఆ పార్టీ నమ్మక ద్రోహానికి నిదర్శనం అని విమర్శించారు.ఈ మేరకు బుధవారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు పెరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# బైడెన్ తప్పుడు నిర్ణయం




అధ్యక్షుడిగా ఉంటూ ఎన్నికల్లో ఓటమిపాలై ప్రత్యర్థికి అధికారం అప్పగించటం మినహా మరేమీ చేయలేని నిస్సహాయ స్థితిలోపడిన నేతను అమెరికా జనం 'లేమ్ డక్ ప్రెసిడెంట్' అంటారు. అధ్యక్షుడు జో బైడెన్ అంతకన్నా తక్కువ. ఎందుకంటే ఆయన కనీసం పోటీలో కూడా లేరు. ఎన్నికల ముహూర్తం దగ్గర పడుతుండగా అందరూ బలవంతంగా ఆయన్ను తప్పించి కమలా హారిస్‌ను బరిలో నిలిపారు. ఆ పార్టీ ఓటమి పాలైంది. ఇక అధికారం బదలాయింపు లాంఛనాలు తప్ప బైడెన్ చేయగలిగేదీ, చేసేదీ ఏమీ ఉండదు. కానీ ఆయన తగుదనమ్మా అంటూ ఉక్రెయిన్‌కు ఏడాదిన్నర క్రితం ఇచ్చిన అత్యంత శక్తిమంతమైన దీర్ఘశ్రేణి క్షిపణుల్ని వినియోగించటానికి అనుమతినిచ్చారు. దాంతోపాటు తాము సరఫరా చేసిన ప్రమాదకరమైన మందుపాతరలను కూడా వాడుకోవచ్చని ఉక్రెయిన్‌కు తెలిపారు. యుద్ధం మొదలై వేయిరోజులైన సందర్భంగా అమెరికా సరఫరా చేసిన క్షిపణులను ప్రయోగించి రష్యా భూభాగంలోని బ్రిన్స్క్ ప్రాంతంలోని కరచెవ్ భారీ ఆయుధ గిడ్డంగిని ఉక్రెయిన్ సైన్యం ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా అణ్వాయుధ వినియోగం ముసాయిదాను సవరించినట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. పర్యవసానంగా ప్రపంచం అణ్వస్త్ర యుద్ధం అంచులకు చేరింది. యుద్ధం మొదలయ్యాక కేవలం కొన్ని రోజుల్లో... మహా అయితే కొన్ని నెలల్లో రష్యా పాదాక్రాంతం కావటం ఖాయమన్న తప్పుడు అంచనాలతో ఉక్రెయిన్‌ను యుద్ధరంగంలోకి నెట్టింది అమెరికాయే. 2014లో పుతిన్ క్రిమియాను స్వాధీనం చేసుకున్నాక వరసగా ఎనిమిదేళ్లపాటు జరిగిన ఘర్షణలు నివారించటానికి 2022లో వాటి మధ్య శాంతి ఒప్పందం ముసాయిదాను అమెరికా, బ్రిటన్‌లే రూపొందించాయి. చిత్రమేమంటే, ఆ ఒప్పందాన్ని అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ కూడా ఆమోదించాయి. ప్రాథమిక అవగాహన పత్రంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. కానీ ఆఖరి నిమిషంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ మనసు మార్చుకున్నారు. ఆ రెండు దేశాల సాయంతో అక్రమంగా అధికారంలోకొచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వారి ఒత్తిడికి లొంగి ఏకపక్షంగా ఒప్పందం నుంచి వైదొలగారు. ఆ తర్వాతే రష్యా దురాక్రమణ యుద్ధానికి దిగింది. అసలు రెండు నెలల క్రితం నాటి స్థితికీ, ఇప్పటికీ వచ్చిన మార్పేమిటో, ఎందుకు మూడో ప్రపంచయుద్ధం ముప్పు తీసుకొచ్చారో బైడెన్ చెప్పాలి. తాము సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులు స్టార్మ్ షాడోలను రష్యాపై ప్రయోగించటానికి బ్రిటన్ నిరుడు అనుమతించినప్పుడు అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ బైడెన్‌ను తీవ్రంగా హెచ్చరించింది. దీన్ని ఆపనట్టయితే ఇది నాటో-రష్యా యుద్ధంగా పరిణమిస్తుందని వివరించింది. దాంతో బైడెన్‌కు తత్వం బోధపడి బ్రిటన్‌ను వారించారు. అంతక్రితం 2022 మార్చిలో రష్యా గగనతలంపై 'నో ఫ్లైజోన్' విధించటానికి తమ మిగ్-29 యుద్ధ విమానాలను వాడుకోవచ్చని విదేశాంగమంత్రి బ్లింకెన్ పోలెండ్‌ను అనుమతించినప్పుడు అమెరికా ప్రతినిధుల సభంతా ఏకమై పెంటగాన్ అభిప్రాయం తర్వాతే నిర్ణయం తీసుకోవాలని వారించారు. దాంతో బైడెన్ ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. 'నో ఫ్లైజోన్' విధించటమంటే మూడో ప్రపంచయుద్ధానికి అంకురార్పణ చేసినట్టేనని ఒప్పుకున్నారు. మరి ఇప్పుడేమైంది? తన పార్టీ చిత్తుగా ఓడి, కీలక నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో పడినప్పుడు అనుమతినీయటం అనైతికం, బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు... నేరం కూడా. ఒకపక్క జనవరిలో అధ్యక్షుడిగా రానున్న డోనాల్డ్ ట్రంప్ తన మొదటి కర్తవ్యం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపటమేనని ఇప్పటికే ప్రకటించారు. సరిగ్గా ఇలాంటి పనే రిపబ్లికన్ పార్టీకి చెందిన జార్జి బుష్ 1992లో చేశారు. ఎన్నికల్లో ఓటమి పాలై ఇక 11 నెలల్లో దిగిపోతాననగా సోమాలియా దురాక్రమణకు ఆయన ఆదేశాలిచ్చారు. దాంతో కొత్తగా అధికారంలోకొచ్చిన క్లింటన్ అన్నీ వదిలిపెట్టి దానిపైనే చాన్నాళ్లు దృష్టి సారించాల్సి వచ్చింది. బైడెన్‌కు సైతం కేవలం 11 వారాలే గడువుంది. కనీసం నిర్ణయం తీసుకునేముందు సెనేట్‌ను సమావేశపరిచి సలహా తీసుకోవాలన్న ఇంగితం కూడా లేకపోయింది. ఈ నిర్ణయాన్ని పెంటగాన్ సీనియర్ అధికారులు వ్యతిరేకించారంటున్నారు. నిజానికి క్షిపణుల్ని వినియోగించే సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం ఉక్రెయిన్‌కు లేవు. అమెరికా నిఘా ఉపగ్రహాలు నిర్దిష్ట సమాచారం ఇస్తేనే, దాని ఆధారంగా అమెరికా సైనికాధికారులు రష్యా ఆయుధ గిడ్డంగిని ధ్వంసం చేశారని సాధారణ పరిశీలకులకు సైతం సులభంగా తెలుస్తుంది. రష్యా గ్రహించదనుకోవటం, పాపభారమంతా ఉక్రెయిన్‌పైనే పడుతుందనుకోవటం తెలివితక్కువతనం. మందుపాతరల వినియోగాన్ని పూర్తిగా ఆపేస్తామని ఐక్యరాజ్యసమితిలోని 161 దేశాలు కుదుర్చుకున్న ఓస్లో ఒడంబడికను అమెరికా, రష్యాలు కాదన్నాయి. ఆ ఒడంబడికకు కారణమైన మందు పాతరల నిరోధ ప్రచార సంస్థకూ, దాని అధ్యక్షుడు జోడీ విలియమ్స్‌కూ 1997లో నోబెల్ శాంతి బహుమతి వచ్చింది. మందుపాతరలివ్వాలన్న బైడెన్ తాజా నిర్వాకంవల్ల ఆ ఒడంబడికపై సంతకం చేసిన ఉక్రెయిన్ అపరాధిగా మారినట్టయింది. మందుపాతరల వల్ల కీయూవ్‌లోకి చొచ్చుకొస్తున్న రష్యా బలగాల వేగాన్ని కొంతవరకూ నిరోధించవచ్చు. కానీ ఆపటం అసాధ్యం. యుద్ధం పూర్త య్యాక సాధారణ పౌరులు వందలమంది ఏదో ఒక ప్రాంతంలో నిత్యం మందుపాతరలకు బలయ్యే ప్రమాదం ఉంటుంది. బైడెన్ తప్పుడు నిర్ణయాన్ని వెంటనే సరిదిద్దకపోతే ప్రపంచ ప్రజలముందు అమెరికా దోషిగా నిలబడాల్సివస్తుంది. ఆ పరిస్థితి తెచ్చుకోరాదని అక్కడి ప్రజానీకం తెలుసు కోవాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి.

# ప్రభుత్వాలు మేల్కొనాలి!



స్వేచ్ఛ నిజమైన విలువేమిటో గుర్తించాలంటే కారాగారం గురించి కాస్తయినా తెలిసి వుండాలంటారు. జైలంటే కేవలం అయినవాళ్లకు దూరం కావటమే కాదు... సమాజం నుంచి పూర్తిగా వేరుపడి పోవడం, పొద్దస్తమానం తనలాంటి అభాగ్యుల మధ్యే గడపాల్సిరావటం. అటువంటివారిలో విచా రణ ఖైదీలుగా ఉన్నవారికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన తాజా ప్రకటన ఊరటనిస్తుంది. కేసు విచారణ పూర్తయి పడే గరిష్ట శిక్షలో కనీసం మూడోవంతు కాలం జైల్లో గడిపి ఇంకా న్యాయం కోసం ఎదురుచూస్తూనేవున్న ఖైదీలను ఈనెల 26న జరగబోయే రాజ్యాంగ దినోత్సవానికి ముందు విడుదల చేస్తామని అమిత్ షా తెలియజేశారు. విచారణ కోసం దీర్ఘకాలం ఎదురుచూస్తూ గడిపే ఖైదీ ఒక్కరు కూడా ఉండరాదన్నది తమ ఉద్దేశమని చెప్పారు. ఇది మంచి నిర్ణయం. ప్రజాస్వామిక వాదులు ఎప్పటినుంచో ఈ విషయంలో ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేస్తూనేవున్నారు. కఠిన శిక్షలుపడి దీర్ఘకాలం జైల్లో వున్నవారిలో సత్ప్రవర్తన ఉన్నపక్షంలో జాతీయ దినోత్సవాల రోజునో, మహాత్ముడి జయంతి రోజునో విడుదల చేయటం ఆనవాయితీగా వస్తోంది. అయితే విచారణలోవున్న ఖైదీల విషయంలో ప్రభుత్వాలు క్రియాశీలంగా ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. తగిన విధానం రూపొందించ లేదు. ఇందువల్ల జైళ్లు కిక్కిరిసి ఉంటున్నాయి. వాటి సామర్థ్యానికి మించి ఖైదీల సంఖ్య ఉండటంతో జైళ్ల నిర్వహణ అసాధ్యమవుతున్నది. అసహజ మరణాలు చోటుచేసుకుంటున్నాయి. ఖైదీల మధ్య కొట్లాటలు జరుగుతున్నాయి. ఖైదీల్లో అత్యధికులు అట్టడుగు కులాలవారూ, మైనారిటీ జాతుల వారూ ఉంటారు. వీరంతా నిరుపేదలు. కేవలం ఆ ఒక్క కారణం వల్లే వీరి కోసం చొరవ తీసుకుని బెయిల్ దరఖాస్తు చేసేవారు ఉండరు. కనీసం పలకరించటానికి రావాలన్నా అయినవాళ్లకు గగన మవుతుంది. రానూ పోనూ చార్జీలు చూసుకుని, కూలి డబ్బులు కోల్పోవటానికి సిద్ధపడి జైలుకు రావాలి. అలా వచ్చినా ఒక్కరోజులో పనవుతుందని చెప్పడానికి లేదు. రాత్రి ఏ చెట్టుకిందో అర్ధాకలితో గడిపి మర్నాడైనా కలవడం సాధ్యమవుతుందా లేదా అన్న సందేహంతో ఇబ్బందులుపడే వారెందరో! బెయిల్ వచ్చినా ఆర్థిక స్తోమత లేక కారాగారాల్లోనే ఉండిపోతున్న ఖైదీల కోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2023 బడ్జెట్‌లో ఒక పథకాన్ని ప్రతిపాదించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోని కమిటీల సిఫార్సుతో ఈ పథకం వర్తిస్తుంది. విచారణలోవున్న ఖైదీకి రూ. 40,000, శిక్షపడిన ఖైదీకి రూ. 25,000 మంజూరుచేసి బెయిల్‌కు మార్గం సుగమం చేయటం దాని ఉద్దేశం. బెయిల్ వచ్చినా జామీను మొత్తం సమకూరకపోవటంతో 24,879 మంది ఖైదీలు బందీలుగా ఉండి పోయారని మొన్న అక్టోబర్‌లో సుప్రీంకోర్టు పరిశోధన విభాగం సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ (సీఆర్‌పీ) వెల్లడించింది. అయితే దీనివల్ల లబ్ధి పొందినవారు ఎందరని తరచి చూస్తే ఎంతో నిరాశ కలుగుతుంది. ప్రముఖ డేటా సంస్థ 'ఇండియా స్పెండ్' ఢిల్లీతోపాటు ఎనిమిది రాష్ట్రాల్లో ఈ పథకం అమలు తీరు ఎలావున్నదో ఆరా తీస్తూ సమాచార హక్కు చట్టంకింద దరఖాస్తులు చేస్తే ఇంతవరకూ కేవలం ఆరు రాష్ట్రాలు జవాబిచ్చాయి. అందులో మహారాష్ట్ర 11 మందిని, ఒడిశా ఏడుగురిని విడు దల చేశామని తెలపగా 103 మంది అర్హులైన ఖైదీలను గుర్తించామని ఢిల్లీ తెలిపింది. మూడు బిహార్ జైళ్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా విడుదలైనవారి వివరాలిచ్చాయి తప్ప పథకం లబ్ధిదారు లెందరో చెప్పలేదు. పథకం ప్రారంభం కాలేదని బెంగాల్ చెప్పగా, బీజేపీ రాష్ట్రాలైన యూపీ, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లు డేటా విడుదల చేయలేదు. కేరళ స్పందన అంతంతమాత్రం. ఫలానా పథకం అమలు చేస్తే ఇంత మొత్తం గ్రాంటుగా విడుదల చేస్తామని కేంద్రం ప్రకటిస్తే అంగలార్చుకుంటూ తొందరపడే రాష్ట్రాలకు దిక్కూ మొక్కూలేని జనానికి తోడ్పడే పథకమంటే అలుసన్న మాట! ఒక డేటా ప్రకారం దేశవ్యాప్తంగా ఖైదీల సంఖ్య 5,73,220 కాగా, అందులో 75.8 శాతమంది... అంటే ప్రతి నలుగురిలో ముగ్గురు విచారణలో ఉన్న ఖైదీలే. మొత్తం 4,34,302 మంది విచారణ ఖైదీలని ఈ డేటా వివరిస్తోంది. విచారణ ఖైదీల్లో 65.2 శాతమందిలో 26.2 శాతమంది నిరక్షరాస్యులు. పదోతరగతి వరకూ చదివినవారు 39.2 శాతమంది. రద్దయిన సీఆర్‌పీసీలోని సెక్షన్ 436ఏ నిబంధనైనా, ప్రస్తుతం వున్న బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 479 అయినా నేరానికి పడే గరిష్ట శిక్షలో సగభాగం విచారణ ప్రారంభంకాని కారణంగా జైల్లోనే గడిచిపోతే బెయిల్‌కు అర్హత ఉన్నట్టే అంటున్నాయి. అయితే మరణశిక్ష లేదా యావజ్జీవ శిక్ష పడే నేరాలు చేసినవారికి ఇది వర్తించదు. బీఎన్ఎస్ఎస్ అదనంగా మరో వెసులుబాటునిచ్చింది. తొలి నేరం చేసినవారు విచారణ జరిగితే పడే గరిష్ట శిక్షలో మూడోవంతు జైలులోనే ఉండిపోవాల్సి వస్తే అలాంటి వారికి బెయిల్ ఇవ్వొచ్చని సూచించింది. బహుళ కేసుల్లో నిందితులైన వారికిది వర్తించదు. నిబంధనలున్నాయి... న్యాయస్థానాలు కూడా అర్హులైన వారిని విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. నిరుడు కేంద్రమే ఖైదీల కోసం పథకం తీసుకొచ్చింది. పైగా బీఎన్ఎస్ఎస్ 479 నిబంధనను ఎందరు వర్తింపజేస్తున్నారో చెప్పాలని సుప్రీంకోర్టు 36 రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతా లకూ మొన్న ఆగస్టులో ఆదేశాలిస్తే ఇంతవరకూ 19 మాత్రమే స్పందించాయి. ఇది న్యాయమేనా? పాలకులు ఆలోచించాలి. ఈ అలసత్వం వల్ల నిరుపేదలు నిరవధికంగా జైళ్లలో మగ్గుతున్నారు.కేంద్రం తాజా నిర్ణయంతోనైనా ప్రభుత్వాలు మేల్కొనాలి. విచారణలోవున్న ఖైదీల్లో ఎంతమంది అర్హుల్లో నిర్ధారించి, కేంద్ర పథకం కింద లబ్ధిదారుల జాబితాను రూపొందించాలి. వారి విడుదలకు చర్యలు తీసుకోవాలి.

# మీ చేతి ఉన్నివస్త్రం



'తపాలా బండి గంటల చప్పుడుకు ఏ పడుచు పిల్లయినా నిద్ర లేచినా మళ్లీ అటు తిరిగి పడుకుని తియ్యటి కలలు కంటుంది' అని ఉంటుంది చెహోవ్ రాసిన 'ఒక చలి రాత్రి' కథలో! ఊహించండి. దట్టమైన చలికాలం. రాత్రి మూడు గంటల సమయం. ఏ వెధవ ప్రాణమైనా ముడుక్కుని పడుకుని కాసింత సుఖాన్ని అనుభవించే వేళ. ఒడలు మరిచే వేళ. వెచ్చదనమూ భోగమే అని భావించే వేళ. పొట్టకూటి కోసం, రోజూ చేయాల్సిన పని కోసం తపాలా మూటలను బగ్గీలో వేసుకుని స్టేషనుకు చేర్చక తప్పని మెయిల్‌మేన్ మనసులో ఎలా ఉంటుంది? నిశ్శబ్దాన్ని కప్పుకొని గాఢ సుషుప్తిలో ఉన్న ఊరి వీధుల గుండా అతడొక్కడే చలికి వణుకుతూ, కన్ను పొడుచుకున్నా కానరాని చీకటిలో వెళుతూ ఉంటే అతడి అంతరంగ జగాన ఏముంటుందో ఆ సమయాన ఇళ్లల్లోని గదుల్లో రగ్గుల చాటున శయనిస్తున్న మనుషులకు తెలుస్తుందా? శ్రీమంతులు కూడా భలే వాళ్లే! చలి రాత్రుళ్లలో వారికి మజాలు చేయాలనిపిస్తుంది. అతిథులను పిలవాలనిపిస్తుంది. పార్టీలూ గిర్టీలూ. పనివాళ్లను తొందరగా ఇళ్లకు పోండి అంటారా ఏమి? లేటు అవర్సు వరకూ పని చేయాల్సిందే! బయట చలి ఉంటుంది. పాకల్లో పసిపిల్లలు 'కప్పుకోవడానికి ఇవాళైనా దుప్పటి కొనుక్కుని రా నాన్నా' అని కోరడం గుర్తుకొస్తూ ఉంటుంది. ఒంటి మీదున్న ఈ కనాకష్టం బట్టలతో ఇంతరాత్రి చలిలో ఇంటికి ఎలా చేరాలనే భీతి ఉంటుంది. వెచ్చటి ద్రవాలు గొంతులో ఒంపుకునే శ్రీమంతులు 'ఒరే... ఆ రగ్గు పట్టుకుపో' అంటారా? 'ఈ పాత స్వెటరు నీ కొడుక్కు తొడుగు' అని దయతో పారేస్తారా? ఆ సోయి ఉంటే కొందరు ఎప్పటికీ శ్రీమంతులు కాలేరు. పాపం పనివాడు రంగడు పార్టీలో యజమాని ఉండగా ఆ అర్ధరాత్రి రగ్గు దొంగిలిస్తాడు. పేదవాణ్ణి దొంగను చేసింది లోపలి పెద్దమనిషా... బయటి చలా? డి.వెంకట్రామయ్య 'చలి' కథ ఇది. దర్శకుడు బి.నరసింగరావు కథలు కూడా రాశారు. 'చలి' అనే కథ. నగరానికి వచ్చిన వెంటనే మొగుడు పారిపోతే ఆ వలస కూలీ చంకన బిడ్డతో వీధుల్లో తిరుగుతూ చలిరాత్రి ఎక్కడ తల దాచుకోవాలా అని అంగలారుస్తుంటుంది. అక్కడ నిలబడితే ఎవరో కసురుతారు. ఇక్కడ నిలబడితే ఎవరో తరుముతారు. నోరూ వాయి లేని చెట్టు 'పిచ్చిదానా... నిలుచుంటే నిలుచో. నీకేం వెచ్చదనం ఇవ్వలేను' అని చిన్నబోతూ చూస్తుంది. చెట్టు కింద తల్లీబిడ్డా వణుకుతుంటారు. చలి. చెట్టు కింద తల్లీ బిడ్డా కొంకర్లు పోతూ ఉంటారు. శీతలం. చెట్టు సమీపంలోని చాటు అటుగా వచ్చి ఆగిన కారులోని యువతీ యువకులకు మంచి ఏకాంతం కల్పిస్తుంది. బయట చలి మరి. ఒకే తావు. చెట్టు కింద చావుకు దగ్గరపడుతూ తల్లీబిడ్డ. అదే తావులో ఏమీ పట్టని వెచ్చని సరస సల్లాపం. చలి ఒకటే! బహు అర్థాల మానవులు. శతకోటి బీదలకు అనంతకోటి ఉపాయాలు. పేదవాడు బతకాలంటే నోరు పెంచాలి. లేదా కండ పెంచాలి. కండ పెంచిన మల్లయ్య రైల్వేస్టేషన్ దగ్గర సగం కట్టి వదిలేసిన ఇంటి వసారాను ఆక్రమించుకుంటాడు. తక్కిన కాలాల్లో దాని వల్ల లాభం లేదు. చలికాలం వస్తే మాత్రం రాత్రిళ్లు తల దాచుకోవడానికి అలగా జనాలు ఆ వసారా దగ్గరికి వస్తారు. తలకు ఒక్కరూపాయి ఇస్తే వెచ్చగా పడుకునేందుకు చోటు. కొందరి దగ్గర ఆ రూపాయి కూడా ఉండదు. దీనులు. పేదవాడు మల్లయ్య దయ తలుస్తాడా? తరిమి కొడతాడు. లేచిన ప్రతి ఆకాశహర్మ్యం నా ప్రమేయం ఏముందని నంగనాచి ముఖం పెట్టొచ్చుగాని అది ఎవడో ఒక పేదవాడిలో మంచిని చంపి రాక్షసత్వం నింపుతుంది. వి. రాజా రామమోహనరావు 'చలి వ్యాపారం' కథ ఇది. చలిరాత్రి ఎప్పటికీ అయిపోదు. అది పేదవాళ్లకు తామెంత నగ్నంగా జీవిస్తున్నారో గుర్తు చేయడానికే వస్తుంది. చలికి వణికే కన్నబిడ్డల్ని చూపి బాధ పెట్టడానికే వస్తుంది. మనందరం మధ్యతరగతి వాళ్లమే. ఇంటి పనిమనిషిని అడుగుదామా 'అమ్మా... నీ ఇంట ఒక గొంగళన్నా ఉందా... పిల్లలకు ఉన్ని వస్త్రమైనా ఉందా?'.... 'చలికి వ్యక్తి మృతి' అని వార్త. మనిషి చలికి ఎందుకు చనిపోతాడు? ప్రభుత్వం అతనికి ఇస్తానన్న ఇల్లు ఇవ్వకపోతే, ఇల్లు ఏర్పాటు చేసుకునేంత ఉపాధి చూపకపోతే, నీ దిక్కులేని బతుకును ఇక్కడ వెళ్లదీయమని వింటర్ షెల్టరైనా చూపకపోతే, తన నిర్లక్ష్యాన్ని తోడు చేసుకుని చలి హత్యలు చేయగలదని గ్రహించకపోతే అప్పుడు ఆ వ్యక్తి 'చలికి చనిపోయిన వ్యక్తి'గా వార్తలో తేలుతాడు. విలియమ్ సారోయాన్ అనే రచయిత రాస్తాడు- చలి నుంచి కాపాడటానికి కనీసం శవాల మీదున్న వస్త్రాలనైనా తీసివ్వండ్రా అని! అతని కథలో ఒక యువకుడు ఆకలికి తాళలేక ఓవర్‌కోట్ అమ్మి చలితో చచ్చిపోతాడు. పగిలిన గాజు పెంకుతో కోసినట్టుగా ఉంటుందట చలి. అదంత తీవ్రంగా ఉండేది మను షుల్లో నిర్దయను పెంచడానికా? కాదు! దయను పదింతలు చేయడానికి! పాతదుప్పట్లో, పిల్లలు వాడక వదిలేసిన స్వెటర్లో, నాలుగు కంబళ్లు కొనేంత డబ్బు లేకపోలేదులే అని కొత్తవి కొనో వాటిని స్కూటర్లో, కారులో పడేసి ఆఫీసు నుంచి వచ్చేప్పుడు ఒక్కరంటే ఒక్కరికి ఇచ్చి వస్తే ఎలా ఉంటుందో ఈ చలికాలంలో చూడొద్దా? ఉబ్బెత్తు బ్రాండెడ్ బొంతలో నిద్రపోయే వేళ మన చేతి ఉన్నివస్త్రంతో ఒక్కరైనా నిద్ర పోతున్నారన్న భావన పొందవద్దా? అదిగో... అర్థమైందిలే... మీరు అందుకేగా లేచారు!

# క్యూబాకు బాసటగా నిలబడాలి !

## యురోపియన్ దేశాలతో సంబంధాలు బలోపేతం

## పారిస్‌లో యరోపియన్ సంస్థల సంఘీభావ సమావేశాలు




బ్రస్సెల్స్ : క్యూబాపై అమెరికా ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని యురోపియన్ మూవ్‌మెంట్స్ డిమాండ్ చేశాయి. క్యూబా లక్ష్యంగా సాగిస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాయి. అమెరికా ఆంక్షలతో, పాల్పడుతున్న తప్పుడు ప్రచారంతో నలిగిపోతున్న నేపథ్యంలో క్యూబాకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ నవంబరు 22-24 తేదీల్లో పారిస్‌లో యురోపియన్ దేశాలకు చెందిన సామాజిక ఉద్యమాలు, వాణిజ్య సంఘాలు, రాజకీయ సంస్థలకు చెందిన 300మందికి పైగా ప్రతినిధులు సమావేశమయ్యారు. 19వ యురోపియన్ కాంటినెంటల్ మీటింగ్ ఆఫ్ సాలిడారిటీ విత్ క్యూబా పేరుతో ఈ సమావేశం జరిగింది. క్యూబా, యురోపియన్ దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంపై ప్రధానంగా ప్రతినిధులు దృష్టి పెట్టారు. అమెరికా ఆంక్షల వల్ల తలెత్తే ఆర్థిక పర్యవసానాలను పరిష్కరించడంపై, ఈ ఒత్తిళ్లతో రోజువారీ జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను చర్చించారు. క్యూబాపై సాగే తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు యురోపియన్ నెట్‌వర్క్‌లకు మార్గదర్శక సూత్రాలను జారీ చేస్తూ ఈ సమావేశం ఒక డిక్లరేషన్‌న ఆమోదించింది. క్యూబా విప్లవానికి బేషరతుగా మద్దతునిస్తూ, మెజారిటీ ప్రజలు ఎంపిక చేసుకున్న సోషలిస్టు ప్రాజెక్టును నిర్మించుకునేందుకు వారికి గల హక్కును ప్రతినిధులు సమర్ధించారు. క్యూబా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ, తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసేందుకు ఉద్దేశించిన మీడియా దాడులను వారు తీవ్రంగా నిరసించారు. క్యూబాలో కొత్త సహకార ప్రాజెక్టులను అమలు చేసేందుకు అవసరమైన నిధులు సమకూర్చడం ద్వారా సంఘీభావాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు ఇంటర్నేషనల్ పీపుల్స్ అసెంబ్లీకి చెందిన రొడ్రిగొ సునే చెప్పారు. సమావేశాల చివరి రోజు పారిస్‌లో వారు నిరసన ప్రదర్శన నిర్వహించారు. క్యూబాకు సంఘీభావాన్ని పునరుద్ఘాటించారు. తమ వైఖరిని సమూలంగా మార్చుకోవాల్సిందిగా యురోపియన్ దేశాలను కోరారు.

# యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరు 'ఈగల్' గా మార్పు



ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. కూటమి సర్కార్ ఇప్పటికే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్ గా మార్చడం పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించినట్టు హెూమంత్రి అనిత వెల్లడించారు. ఈ క్రమంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ పై సచివాలయంలో సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ముఖ్యంగా టాస్క్ ఫోర్స్ విధి విధ్ధానాలతో పాటు కీలక నిర్ణయాల దిశగా సబ్ కమిటీ సమాలోచనలు జరిపిందన్నారు. ఈ భేటీలో మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్, సంధ్యారాణి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

# ఎన్నో ఒడిదుడుకులు చూశా..

# సీఎం పదవిపై నాకు ఆశలేదు: ఏక్‌నాథ్ షిండే



ముంబై : మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ వీడింది. సీఎం పదవికి ఎవరిని ఎంపిక చేసినా ఫర్వాలేదని ప్రకటించారు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే. తాను ఏనాడూ పేరు కోసం పాకులాడలేదని, బాల్ థాక్రే ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారాయన. బుధవారం థానేలోని తన నివాసంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 'మహారాష్ట్ర సీఎం ఎవరనేది బీజేపీ అధిష్టానం పెద్దలు నిర్ణయం తీసుకుంటారు. అధిష్టానం నిర్ణయాన్ని శిరసా వహిస్తాను. నాకు ఎలాంటి అసంతృప్తి లేదు. సీఎం పదవిపై నాకు ఆశ లేదు. నా దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్. అంతిమంగా.. మహారాష్ట్ర అభివృద్ధే నాకు ముఖ్యం" అని అన్నారాయన. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ విజయాన్ని అందించిన ఓటర్లకు నా కృతజ్ఞతలు. కూటమికి మద్దతు పలికిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. బాల్ ఠాక్రే ఆశయాలతో ముందుకెళ్తా. మహయుతి కూటమి అభివృద్ధికి కట్టుబడి ఉంది. నా జీవితంలో నేను సీఎం అవుతానని అనుకోలేదు. ఎన్నో ఒడిదుడుకులు చూశాను. పేదల కష్టాలు, బాధలు చూశాను. మహాయుతి కూటమిలో ఓ కార్యకర్తగా పనిచేశా. ప్రధాని మోదీ మద్దతు నాకు ఉంది అని అన్నారు. ఇక కాబోయే మహరాష్ట్ర సీఎం ఎవరు? అనేది బీజేపీ పెద్దలే నిర్ణయిస్తారు. అధిష్టానం నిర్ణయాన్ని శిరసా వహిస్తాను. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరిని చేసినా తనకు అభ్యంతరం లేదని ప్రధాని మోదీకి చెప్పాను. పీఎం మోదీ మాటకు కట్టుబడి ఉంటాను' అని ఉత్కంఠకు తెర దించారు ఏక్‌నాథ్ షిండే.

# ఇస్కాన్‌పై బ్యాన్ దిశగా బంగ్లాదేశ్ అడుగులు!




ఢాకా: పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌పై నిషేధం దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ అటార్నీ జనరల్ ముహమ్మద్ అసదుజ్జమాన్ స్వయంగా ప్రకటించారు. ఇస్కాన్‌పై బ్యాన్ ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టిందని ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పేర్కొన్నారాయను ఇస్కాన్‌ను నిషేధించాలంటూ బంగ్లాదేశ్ హైకోర్టులో(సుప్రీం కోర్టు) ఓ పిటిషన్ దాఖలైంది. ఇస్కాన్ ఒక రాడికల్ గ్రూప్ అని, అది దేశానికి ప్రమాదకరమని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా.. గత కొన్నిరోజులుగా ఇస్కాన్ వల్ల జరుగుతున్న అల్లర్లను న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే.. చిన్మోయ్ కృష్ణ దాస్ బెయిల్ నిరాకరణ తర్వాత చెలరేగిన ఘర్షణలు.. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ సమయంలో ఇస్కాన్ గురించి అటార్నీ జనరల్‌ను ఆరా తీసింది కోర్టు. ఇస్కాన్ అనేది రాజకీయ విభాగం కాదు. అదొక మత ఛాందసవాద సంస్థ అని అటార్నీ జనరల్ అసదుజ్జమన్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే దానిని నిషేధించే ఆలోచనతో ఉందని ఆయన కోర్టుకు తెలిపారు. దీంతో.. గురువారం ఉదయం కల్లా ఇస్కాన్‌పై ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాన్ని తమకు నివేదించాలని అటార్నీ జనరల్‌ను కోర్టు ఆదేశించింది. ఇదిలా ఉంటే.. హిందూ ఆలయాలే లక్ష్యంగా బంగ్లాదేశ్‌లో కొంతకాలంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి.ఈ క్రమంలో భారీ ర్యాలీలతో ఆందోళనకు దిగిన చిన్మోయ్ కృష్ణ దాస్‌ను ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ఈ పరిణామంపై హిందూ సంఘాలు భగ్గుమన్నాయి. చిట్టగాంగ్‌లో నిరసనలతో హింసాత్మకంగా మార్చేశాయి. ఈ ఆందోళన నేపథ్యంలో ఇస్కాన్‌ను బ్యాన్ చేయాలని భావిస్తోంది అక్కడి ప్రభుత్వం.

# ఎన్నికల మహా పాఠం





తాజా మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమికి ఒకటి, ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి మరొకటితో... పైకి వన్ ఆల్ అనిపించాయి. రెండు చోట్లా గద్దె మీద ఉన్న పార్టీలే అధికారాన్ని నిలబెట్టుకున్నాయి. రెండు విజయాల్లోనూ కొన్ని పోలికలున్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీలు మునుపటి కన్నా పెద్ద మెజారిటీతో విజయం సాధించాయి. అనేక కారణాలు విజయాన్ని ప్రభావితం చేసినా, ప్రధానంగా సంక్షేమ పథకాలు కీలక భూమిక పోషించాయి. మరీ ముఖ్యంగా, మహిళలకు నగదు బదలీ పథకం గేమ్ ఛేంజరైనట్టు విశ్లేషణ. మహారాష్ట్రలో మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తూ ఏక్‌నాథ్ శిందే తెచ్చిన 'ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్ యోజన', జార?ండ్‌లో అర్హులైన స్త్రీలకు నెలవారీగా వెయ్యి రూపాయల హేమంత్ సోరెన్ సర్కార్ 'ముఖ్య మంత్రి మయ్యా సమ్మాన్ యోజన' వారిని విజయతీరాలకు చేర్చాయి. మరిన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు రావడం ఖాయమని తేల్చేశాయి. భవిష్యత్ ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చేశాయి. ఎన్నికల్లో గెలుపోటములు సహజమే కావచ్చు. కానీ, మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి సాధించిన మహా విజయం, ప్రతిపక్ష మహావికాస్ ఆఘాడీ (ఎంవీఏ) కూటమి మూటగట్టు కున్న ఘోర పరాజయం మాత్రం ఆశ్చర్యపరుస్తాయి. పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత దాదాపు 9.5 లక్షల ఓట్లు పెరిగాయంటూ వస్తున్న ఆరోపణల మాట ఎలా ఉన్నా, 288 స్థానాల మహారాష్ట్ర అసెంబ్లీలో మెజారిటీ మార్కుకు కేవలం 13 తక్కువగా 132 స్థానాలు బీజేపీ గెలవడం విశేషం. కేవలం అయిదు నెలల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 48 స్థానాలకు గాను 9 మాత్రమే గెల్చిన బీజేపీ, ఆ ప్రాతిపదికన ఇప్పుడు కేవలం 83 సీట్లే గెలవాలి. కానీ, అప్పటి లెక్క కన్నా మరో 49 స్థానాలు అదనంగా తన ఖాతాలో వేసుకోగలిగింది. అంటే, జూన్ నాటి ఎదురు దెబ్బల నుంచి బీజేపీ మళ్ళీ పూర్తిస్థాయిలో పుంజుకుంటే, అప్పట్లో దక్కిన కొద్దిపాటి ఉత్సాహం, ఊపును కాంగ్రెస్ చేజార్చుకుంది. మహారాష్ట్రలో బీజేపీ, కాంగ్రెస్‌లు 75 స్థానాల్లో ముఖాముఖి పోరుకు దిగితే, హస్తానికి పట్టుమని 10 దక్కడం గమనార్హం. ఇది నిర్ద్వంద్వంగా స్వయంకృతం. కాంగ్రెస్ తప్పిదాలకు కొదవ లేదు. మరాఠీ భాషే తెలియని పెద్దలను పార్టీ పరిశీలకులుగా పంపిన ఘనత ఈ గ్రాండ్ ఓల్డ్ పార్టీది. పరిశీలకులుగానే కాదు... ప్రచారకులుగానూ బయటి జనాభాయే. వచ్చేది హంగ్ అసెంబ్లీ అంటూ పార్టీ అధిష్ఠానానికి వర్తమానం పంపి, ఎమ్మెల్యేలను బెంగళూరుకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయించారంటే క్షేత్రస్థాయి వాస్తవాలకు ఎంత దూరంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. 'బటేంగే తో కటేంగే', 'ఏక్ హై తో సేఫ్ హై' లాంటి నినాదాలతో జనంలో భయాన్నీ, అభద్రతనూ పెంచుతూ మహాయుతి కూటమి ప్రచారం హెూరెత్తిస్తే, సరైన ప్రచార కథనాన్ని ఎంచుకోవడంలో మహావికాస్ ఆఘాడీ కూటమిలోని మూడు ప్రతిపక్షాలూ విఫలమయ్యాయి. దాదాపు 40 పైచిలుకు స్థానాల్లో ముస్లిమ్‌ల మద్దతు కోసం చూసుకొని, మెజారిటీ వర్గాలు బీజేపీ వైపు మొగ్గేలా చేశాయి. అలాగే, 'ఇండియా' కూటమి ప్రధాన పక్షాలు ఇతర పార్టీలను కలుపుకొని పోవడంలో, కనీసం నియంత్రించడంలో విఫలమయ్యాయి. అలా దాదాపు 17 శాతం ఓట్ షేర్ వచ్చిన 'ఇతరులు' కూటమి అవకాశాల్ని దెబ్బ తీశారు. 2023 నవంబర్ – డిసెంబర్‌లలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో ఓటమికి కారణాలను అధ్యయనం చేసేందుకు కాంగ్రెస్ వేసుకున్న అంతర్గత కమిటీలు ఇప్పటికీ తమ నివేదికలు ఇవ్వనేలేదు. ఆ పార్టీలో జవాబుదారీతనం లేకపోవడానికి ఇది ఓ మచ్చుతునక. దూరదృష్టి లేకపోవ డంతో పాటు ఉదాసీనత కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలను పట్టి పడిస్తోంది. ప్రతిపక్షాలకు భిన్నంగా బీజేపీ పటిష్ఠమైన వ్యూహంతో ముందుకు వెళ్ళింది. ఆరెస్సెస్ శతవసంత వత్సరంలో అడుగిడిన వేళ మహారాష్ట్రలో కాషాయ విజయాన్ని కానుకగా అందించాలన్న సంకల్పం సైతం సంఘ్ కార్యకర్తలను లక్ష్యసాధనకు పురిగొల్పింది. పోలింగ్ బూత్ స్థాయి దాకా వెళ్ళి వారు శ్రమించడం ఫలితమిచ్చింది. మహారాష్ట్రలో రాహుల్ గాంధీ పరిమితంగా ప్రచారం చేస్తే, 'చొరబాటు దారుల' బూచితో బీజేపీ భయపెట్టిన జార?ండ్‌లో హేమంత్ సోరెన్, ఆయన సతీమణి కల్పన దాదాపు 100 ర్యాలీలలో పాల్గొని విజయసాధనకు శ్రమించాల్సిన విధానం ఏమిటో చూపెట్టారు. ఇటీవల జమ్ము – కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, ఇప్పుడు జార?ండ్‌లో జేఎంఎం భుజాల మీద ఎక్కి, హస్తం విజయకూటమిలో నిలిచింది కానీ, వ్యక్తిగతంగా అది సాధించిన సీట్లు స్వల్పమే. ఈ ఫలితాలు ఆత్మపరిశీలన తప్పనిసరి అని కాంగ్రెస్‌కు పదే పదే బోధిస్తున్నాయి. రాజ్యాంగ పరిరక్షణ, అధికార బీజేపీ ఆశ్రిత పక్షపాతం లాంటి పాత పాటకు పరిమితం కాకుండా కొత్త పల్లవి అందుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. విజేతగా నిలిచిన బీజేపీ, ముఖ్యంగా మోదీ ఇప్పటికే స్వరం పెంచి, ప్రతిపక్షాలపై విరుచుకు పడుతున్నారు. మోదీ, షాలు మళ్ళీ పట్టు బిగించారు. ఇదే ఊపులో కమలనాథులు ఉమ్మడి పౌరస్మృతి, ఒక దేశం... ఒకే ఎన్నిక, వక్ఫ్ బిల్లు వగైరాలపై వేగం పెంచవచ్చు. బీమా రంగంలో పూర్తి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల లాంటి విపరీత సంస్కరణలకూ గేట్లెత్తే అవకాశం ఉంది. మహారాష్ట్ర పీఠమెక్కే కొత్త దేవేంద్రులకూ చాలా బాధ్యతలున్నాయి. దేశానికి ఆర్థిక కేంద్రంగా, స్థూలజాతీయోత్పత్తిలో దాదాపు 14 శాతం అందించే మహారాష్ట్రలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, ఆర్థిక ఆరోగ్యాన్ని కాపాడాలి. అవినీతి, నిరుద్యోగం, రైతాంగ సమస్యల లాంటివి ఎన్నికల ప్రచారంలో వెనుకపట్టు పట్టినా, ఇకనైనా ఆ కీలక అంశాలపై దృష్టి పెట్టాలి. వెరసి, మహా ఫలితాల దరిమిలా అధికార, ప్రతిపక్షాలు అందరికీ చేతి నిండా పని ఉంది.

# సాధించినదేమిటి?




పర్యావరణ మార్పుల రీత్యా ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవేళ జరిగిన సమావేశం అది. తీరా పన్నెండు రోజుల పైగా చర్చోపచర్చల తర్వాత సాధించినది మాత్రం అతి స్వల్పం. అజర్‌బైజాన్‌లోని బైకూలో తాజాగా ముగిసిన ఐరాస 29వ పర్యావరణ సదస్సు (కాన్ఫడరేషన్ ఆఫ్ పార్టీస్- కాప్29), అక్కడ చేసిన తూతూమంత్రపు తీర్మానం పట్ల బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. దేశాల మధ్య అభిప్రాయ భేదాలను పోగొట్టి, మధ్యేమార్గ సాధన కోసం నిర్ణీత షెడ్యూల్‌కు మించి అదనంగా మరో రెండు రాత్రుల పాటు బాకూలో సంప్రతింపులను పొడిగించారు. అయినా పెద్దగా ఫలితం లేకపోయింది. చివరకు ఓ 'దిశానిర్దేశ ప్రణాళిక' రూపకల్పనతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇన్నాళ్ళుగా కాలుష్యానికి కారణమవుతూ పురోగమించిన అభివృద్ధి చెందిన దేశాలు అలా చేతులు దులిపేసుకొని హమ్మయ్య అనుకున్నాయి. కాలుష్య బాధిత వర్ధమాన దేశాల్లో సహజంగానే ఇది నిరాశ నింపింది. పర్యావరణ మార్పులతో సతమతమవుతున్న పుడమి యథాపూర్వస్థితిలో ప్రమాదం అంచునే మిగిలిపోయింది. భారత్, నైజీరియా, బొలీవియా వగైరా బృందంతో కూడిన వర్ధమాన దేశాలు తాజా 'కాప్-29' సదస్సు పట్ల పెదవి విరుస్తున్నది అందుకే! ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా భూతాపోన్నతిని నియంత్రిస్తూ, పర్యావరణ అనుకూల విధానాలకు మారిపోవాలంటే వర్ధమాన ప్రపంచానికి 2035 నాటికి ఏటా 1.3 లక్షల కోట్ల డాలర్లు అవసరమని స్వతంత్ర నిపుణుల అంచనా. కానీ, విచ్చలవిడి పారిశ్రామికీకరణతో అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శిస్తూ, 2035 నాటికి ఏటా కేవలం 300 బిలియన్ డాలర్లు మాత్రం ఇస్తామంటూ ఒప్పందం చేశాయి. అడిగిన మొత్తంలో కేవలం 20 శాతమే అది. ఆ అరకొర నిధులతో, అదీ అపరిమితమైన ఆలస్యంతో ఉపయోగం ఉండదు. ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న సముద్రమట్టాలు, దరిమిలా ముంచెత్తిన ఆర్థిక భారంతో మునిగిపోతున్న పేద దేశాలు తాజా బాకూ సదస్సులో తీర్మానించిన ఈ రకమైన అరకొర పర్యావరణ నిధి తమ పాలిట మరణ శాసనంగా అభివర్ణిస్తున్నాయి. పైగా, నిధి విషయంలో ధనిక ప్రపంచ ప్రభుత్వాలు బాధ్యతను తమ భుజం మీద వేసుకోకుండా ప్రైవేట్ సంస్థలు, అంతర్జాతీయ ఋణదాతల మీద ఆధారపడడం మరీ ఘోరం. ఈ అంశాలే ఇప్పుడు రచ్చకు దారి తీస్తున్నాయి. పర్యావరణ సంక్షోభానికి ప్రధాన కారణమైన ధనిక దేశాలు బెదిరింపులు, అధికార ప్రదర్శనలతో బాధిత దేశాల మెడలు వంచుతున్నాయి. పస లేని ఒప్పందాలకు తలలూపేలా చేస్తున్నాయి. ఇది చేదు నిజం. బైకూ సదస్సులోనూ అదే జరిగింది. శిలాజ ఇంధన దేశాల ప్రయోజనాల్ని కాపాడేందుకు తెర వెనుక సాగిన లాబీయింగ్, తీర్మానాల్లో ఆఖరి నిమిషంలో సాగిన మార్పులు చేర్పులే అందుకు నిదర్శనం. అభివృద్ధి చెందిన దేశాలు ఇలా తమ నైతిక, చారిత్రక కర్తవ్యాల విషయంలో వెనక ముందులాడుతూ, చివరకు విసురుతున్న చాలీచాలని రొట్టె ముక్కలకే బీద దేశాలు తలలూపాల్సి వస్తోంది. అలాగని కాప్ సదస్సులు వట్టి వృథా అని కొట్టిపారేయలేం. ఎందుకంటే, పర్యావరణ ప్రమాదంపై పేద దేశాలు కనీసం తమ వాణిని అయినా వినిపించడానికి మిగిలింది ఇదొకటే వేదిక. కాదూ... కూడదంటే అసలుకే మోసం వస్తుందనీ, మొత్తం 'కాప్' ప్రక్రియే కుప్పకూలుతుందనీ ఈ బీద ప్రపంచపు భయం. మరోపక్క పర్యావరణ సంక్షోభమనేది వట్టి బూటకమని వాదించే ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో బైకూ 'కాప్' సదస్సులో ఇచ్చిన హామీలకు అగ్ర రాజ్యం భవిష్యత్తులో ఏ మేరకు కట్టుబడి ఉంటుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆ మాటకొస్తే అధ్యక్షుడు బైడెన్ హయాంలోనూ పర్యావరణ నిధులకై ప్రభుత్వ అభ్యర్థనల్ని అమెరికన్ కాంగ్రెస్ నెరవేర్చనేలేదు. క్లిష్టమైన పరిస్థితుల్లో, అధ్యక్ష స్థానంలోని అజర్‌బైజాన్ సహా అనేక ప్రధాన దేశాల అంతంత మాత్రపు ముందస్తు కసరత్తు నడుమ కాప్29 అడుగులు వేసింది. అయినా ఈ సదస్సులో అసలేమీ జరగలేదని అనుకోలేం. ఏటా 100 బిలియన్ డాలర్ల మేర నిధులు సమకూరుస్తామని సంపన్న దేశాలు గతంలో వాగ్దానం చేశాయి. 2020 నుంచి నిలబెట్టుకోవాల్సిన మాటను ఆలస్యంగా 2022 నుంచి అమలు చేస్తున్నాయి. అదీ 2025తో ముగిసిపోనుంది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు ఆ మొత్తాన్ని 2035 నాటికి 300 బిలియన్లకు పెంచడం ఒకింత విజయమే. కాకపోతే, పారదర్శకత లేమి, అందరినీ కలుపుకొనిపోలేకపోవడం తాజా ఒప్పందపు చట్టబద్ధతను తక్కువ చేస్తున్నాయి. అధిక పారిశ్రామికీకరణతో లాభపడ్డ సంపన్న దేశాలు ఏళ్ళ తరబడి మీనమేషాలు లెక్కపెడు తుండడమే పెనుశాపమవుతోంది. అందువల్లే భూతాపోన్నతిని 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్‌ను మించ రానివ్వరాదన్న ప్యారిస్ ఒప్పంద లక్ష్యం వట్టి కలగానే మిగిలింది. అసలు ఇదే పద్ధతిలో ముందుకు వెళితే కర్బన ఉద్గారాలను తగ్గించే విషయంలో కొత్త మాట దేవుడెరుగు... వర్తమాన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నప్పటికీ భూతాపం 2.7 డిగ్రీల మేర పెరుగుతుందట. అది పర్యావరణ సంక్షోభానికి దారి తీస్తుందని ఐరాస హెచ్చరిక. అది చెవికెక్కించుకొని, వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే కాప్30 నాటికైనా సంపన్న దేశాలు చిత్తశుద్ధితో ప్రయత్నాలు సాగించాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకొని, పర్యావరణ న్యాయం వాస్తవమయ్యేలా చూస్తేనే మానవాళికి మేలు జరుగుతుంది. అదే సమయంలో భారత్ సహా వర్ధమాన ప్రపంచం ఈ పర్యావరణ మార్పు సవాలును సమర్థంగా ఎదుర్కొనేందుకు తమవైన వ్యూహాలపై దృష్టి పెట్టడం మంచిది. థర్మల్ విద్యుత్‌పై అతిగా ఆధారపడడం లాంటివి మానుకోవడమూ మంచిది. లేదంటే కూర్చున్న కొమ్మను నరుక్కున్నట్టే అవుతుంది.

# అదానీ దుమారం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీకి అగ్రరాజ్యమైన అమెరికా అరెస్టు వారంట్ జారీచేయడంతో ఇండియాలో రాజకీయ దుమారం చెలరేగింది. భారతదేశంలో విద్యుత్తు ప్రాజెక్టుల కోసం రాజకీయ పెద్దలకు ముడుపులు ఇచ్చారనీ, పెట్టుబడుల సేకరణ సందర్భంగా నిజాలు దాచిపెట్టారనేవి అదానీపై ప్రధానమైన ఆరోపణలు. ఇవి అమెరికా చట్టాల ప్రకారం నేరాలనీ, వీటి ఉల్లంఘన ఎక్కడ జరిగినా తమ న్యాయవ్యవస్థ వదిలిపెట్టదనీ అమెరికా అంటున్నది. భారత కుబేరుడిని ప్రపంచ పెద్దన్న అమెరికా జైలుకు పంపేందుకు సిద్ధమైందన్న వార్త మన దేశంలో సహజంగానే ప్రకంపనలు సృష్టించింది. స్టాక్‌మార్కెట్ కుప్పకూలింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ షేర్లు దారుణంగా దెబ్బతిన్నాయి. ఒక్కరోజులోనే కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అదానీ విషయమై పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు హంగామా చేస్తున్నాయి. ఇది టీ కప్పులో తుఫానులా సమసిపోతుందా? లేక పైకప్పులు ఎగరగొట్టే వాయుగుండమవుతుందా? అనేది ఇదమిద్ధంగా చెప్పలేం. మోదీ ప్రాపకంలోనే వివాదాస్పద పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ కుబేరుడయ్యారన్న సంగతి మరువరాదు. ఏది ఎలా ఉన్నప్పటికీ అదానీ గ్రూప్ సంస్థలకు హిండెన్‌బర్గ్ ఉదంతాన్ని మించిన నష్టాన్ని అమెరికా అరెస్టు వారంటు కలిగించిందని చెప్పక తప్పదు. అదానీ ప్రతిధ్వనులు మన రాష్ట్రంలోనూ వినిపించాయి. అదానీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఢిల్లీలో నిప్పులు చెరుగుతుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదే అదానీకి ఎర్రతివాచీ పరచి స్వాగతిస్తుండటం విస్మయం కలిగించింది. ఇప్పుడు అమెరికా వారంటు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదానీతో జరిపిన సయ్యాటలపైకి అందరి దృష్టి మరోమారు మళ్లింది. వివాదాస్పద పారిశ్రామికవేత్త రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఇదివరకూ ప్రయత్నాలు జరుపకపోలేదు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కోసం అదానీ గ్రూప్ వస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించడం తెలిసిందే.

కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అధిష్ఠానం వైఖరికి భిన్నంగా అదానీపై ప్రత్యేకాభిమానం ప్రదర్శించడం విడ్డూరం. ప్రస్తుత వివాదాలు ముసురుకున్న వేళ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. అందులో భాగంగానే అదానీ ఇచ్చిన విరాళంపై యూటర్న్ తీసుకున్నది. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హడావుడిగా ప్రకటించారు. అదానీతో సహా ఏ సంస్థ నుంచీ తెలంగాణ సర్కారు విరాళాలు తీసుకోలేదని మీడియా సాక్షిగా వివరణ ఇచ్చుకున్నారు. అధిష్ఠానం అల్టిమేటంతోనే ఆయన అందుకు సిద్ధమయ్యారనేది తెలుస్తూనే ఉంది. అంతటి ఇరకాటంలోనూ విపక్ష పార్టీపై బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు ఆపలేదు. కేంద్ర ప్రాజెక్టులను బీఆర్ఎస్ ఖాతాలో వేసేందుకు విఫలయత్నం చేసి అభాసుపాలయ్యారు. దావోస్‌లో అదానీ గ్రూప్‌తో అట్టహాసంగా కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల ఒప్పందాలను రద్దు చేసుకుంటారా? దీనిపై రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నది.